# సీతారామప్రాజెక్టు పంప్‌హౌజ్-1 ప్రారంభానికి సర్వం సిద్ధం

ప్రారంభించనున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క 16లో...



ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

గురువారం 15, ఆగస్టు 2024 16 పేజీలు








చిల్లర రాజకీయాలు మానుకోండి

మంత్రి తుమ్మల 16లో...


# జిల్లాకు.. జలాభిషేకం

- రైతన్నకు శాశ్వత సాగునీటి భరోసా
- వైరా వేదికగా అన్నదాతలకు రుణ విముక్తి
- నేడు వైరా బహిరంగ సభకు హాజరుకానున్న సీఎం



ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:

ఖమ్మం జిల్లా రైతుల దశాబ్దాల కల నేడు నెరవేరబోతుంది. సీతారామ రాజీవ్ లింక్ కెనాల్ ప్రారంభించి,సీఎం రేవంత్ ఖమ్మం జిల్లా రైతాంగానికి ఈ జిల్లా భూమి తల్లికి గోదావరి జలాలతో అభిషేకం చేయనున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా జలవనరుల కల్పన చరిత్రలో నేడు ఒక అద్భుతమైన ఘట్టం ఆవిష్కృతం కానుంది. గోదావరి జలాలను ఖమ్మం జిల్లా రైతులకు అందించాలని కొన్ని దశాబ్దాలుగా ఈ ప్రాంతంలో అటు

2లో..



# జిల్లాకి జలాభిషేకం..

## (మొదటి పేజీ తరువాయి..)

కమ్యూనిస్టు పార్టీలు... నేడు తమ ఆనందాన్ని వ్యక్తం చేయకుండా ఉండలేవు.. ఒక స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న వేళ రెండు లక్షల రూపాయల వరకు రైతు రుణాలను వైరా వేదిక నుంచే మాఫీ చేసి వారి ఖాతాల్లో డబ్బులు జమచేసి రైతులందరినీ రుణం విముక్తులుగా ప్రకటించనున్నారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా ఖమ్మం జిల్లాకు వచ్చి వైరాలో జరిగే భారీ బహిరంగ సభలో వాగ్దానాలు చేయడం కాకుండా, చేసిన వాగ్దానాలు పూర్తి చేసి వాటి ఫలితాలను రైతులకు అందించే ఈ సభ చారిత్రాత్మక సభగా చెప్పవచ్చు...

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేడు వైరాలో జరిగే భారీ బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఇందుకోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వైరాలో జరిగే బహిరంగ సభకు ఒక ప్రత్యేకత ఉంది రైతులకు సంబంధించిన రెండు లక్షల రుణమాఫీ బహిరంగ సభ వేదికపైనే చేసి రైతుల ఖాతాల్లో డబ్బు జమచేయించి, రైతులకు వరంగల్ డిక్లరేషన్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీని నూరు శాతం అమలు చేసి రైతులకు కానుకగా ఇవ్వనున్నారు. అదే విధంగా మరో గొప్ప వరం ఏమిటంటే గోదావరి జలాలను ఖమ్మం జిల్లా రైతాంగానికి అందించే అద్భుతమైన సంఘటన నేడు ఖమ్మం జిల్లా వైరా వేదికగా ఆవిష్కృతం కాబోతోంది. కృష్ణ జలాలతో ఖమ్మం జిల్లాలో సాగర్ ఎడమ కాలువ ద్వారా 1,30,000 ఎకరాలకు పైగా ఆయకట్టు ఉంది. అయితే నాగార్జునసాగర్ నిండితే ఈ ఆయకట్టు పరిధిలో వరి పంట పండుతుంది సాగర్ నిండకపోతే ఇక్కడ ఆయకట్టు ఎండుతుంది. దశాబ్దాలుగా ఖమ్మం జిల్లా సాగర్ ఆయకట్టు రైతులు ఎదుర్కొంటున్న పెద్ద సమస్య ఇది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కావాలంటే గోదావరి జలాలను ఈ ప్రాంతానికి ఇవ్వడం ద్వారా సాగర్ ఆయకట్టులోని భూములతో పాటు ఇంకా నీటి సౌకర్యం లేని లక్షలాది ఎకరాలను సస్యశ్యామలం చేయొచ్చని దాదాపు మూడు దశాబ్దాల క్రితమే దుమ్ముగూడెం ప్రాజెక్టు కోసం పెద్ద ఎత్తున పోరాటాలు జరిగాయి. దుమ్ముగూడెం ప్రాజెక్టు కోసం సిపిఎం, సిపిఐ నేతలు తమ్మినేని వీరభద్రం కూనంనేని సాంబశివరావు వేలాది కిలోమీటర్ల పాదయాత్ర చేసిన విషయం తెలిసిందే. అదే సందర్భంలో సుదీర్ఘకాలంగా వివిధ ప్రభుత్వాలలో మంత్రిగా పనిచేసిన ప్రస్తుత వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా గోదావరి జలాల కోసం తన వంతు పోరాటం కొనసాగిస్తూనే వస్తున్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత దుమ్ముగూడెం వద్ద రాజీవ్‌సాగర్ రుద్రంకోట వద్ద ఇందిరాసాగర్ పేరుతో భారీ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశారు. ఆనాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి ఈ పథకాల రూపకల్పనకు ప్రస్తుత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అప్పట్లో వైఎస్‌కు అవసరమైన సమాచారం అందించి ప్రాజెక్టు కోసం కృషి చేశారు. ప్రస్తుత రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఈ ప్రాజెక్టుపూర్తి అయ్యేందుకు పనిచేస్తున్న విషయం తెలిసిందే. ఈ నీటి కోసం జరిగిన కార్యక్రమాల్లో రాజకీయాలకు అతీతంగా జిల్లా రైతాంగమంతా పాల్గొన్న సందర్భాలు ఉన్నాయి. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సీతారామ ప్రాజెక్టుగా ఆ పథకం పేరు మార్పు జరిగి ఆ తరువాత జరిగిన పరిణామాలన్నీ ప్రస్తుతం చూస్తున్నవే...

**– రాజీవ్ లింక్ కెనాల్ రూపకల్పన ఒక అద్భుతం –**

అయితే ఇందులో ఏన్కూరు నుంచి ఒక లింక్ కెనాల్‌ను ఏర్పాటు చేసి తక్కువ ఖర్చుతో తక్కువ సమయంలో లక్షన్నర ఎకరాలకు సాగునీరు ఇచ్చే గొప్పపదక రచన చేయడం ఇక్కడ విశేషంగా చెప్పవచ్చు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మలతో పాటుగా డిప్యూటీ సీఎం పొంగులేటి ఈ ముగ్గురు మంత్రులు ఈ జిల్లాకు వరప్రదాయనిగా భావించే గోదావరి జలాలు సత్వరం ఏన్కూరు వద్ద సాగర్ కాలువకు లింక్ చేస్తూ అక్కడ నుండి వైరా రిజర్వాయర్‌లోకి లింక్ చేసే గొప్పకార్యక్రమాన్ని పూర్తి చేయడం వల్లనే సాగర్ ఎడుమ కాలువ పరిధిలోని 1,20,000 ఎకరాల ఆయకట్టుకు శాశ్వత నీటి పరిష్కారం లభించిందని చెప్పవచ్చు. ఈ ఘనతను సాధించిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఖమ్మంజిల్లా మంత్రులు ఎంతో శ్రద్ధతో పూర్తి చేసిన ప్రాజెక్టుగా రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని చెప్పవచ్చు. ప్రస్తుతానికి 1,20,000 ఎకరాలు వైరా రిజర్వాయర్ పరిధిలోని 25వేల ఎకరాలు ఆయకట్టు సాగులోకి రానుండగా, సీతారామ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో పనులు పూర్తి చేస్తే ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మొత్తం నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందనుంది. ఈ రోజు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగసభ చారిత్రకమైన సభగా చెప్పవచ్చు. ఈ సభలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో పాటు జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొంటుండగా శాసనసభ్యులు శాసన మండలి సభ్యులు ఖమ్మం ఎంపీ రాజ్యసభ సభ్యులు ఈ సభలో పాల్గొననున్నారు.

**సీఎం టూర్ సాగుతుంది ఇలా....**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉదయం 11.45 గంటలకు హైద్రాబాద్ బేగంపేట నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి మధ్యాహ్నం 12.50గంటలకు అశ్వారావుపేట నియోజకవర్గంలోని ములకలపల్లి మండల పరిధిలో ఉన్న పూసగూడెం పంపు హౌస్ వద్దకు చేరుకుంటారు. ఒంటి గంట 45 నిమిషాల వరకు ఆయన అక్కడే పూజ కార్యక్రమాల్లో పాల్గొని అనంతరం పంప్ హౌస్ ప్రారంభిస్తారు. అక్కడే మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడతారు. మధ్యాహ్నం 2.15గంటలకు అక్కడ నుండి బయలుదేరి 2.45గంటలకు వైరా చేరుకుంటారు. కాగా సాయంత్రం 3 గంటల నుంచి 4.30గంటల వరకు రైతు రుణమాఫీ చేసి ఆ తరువాత వైరాలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తారు. అనంతరం 4.45కు ఆయన వైరా నుండి హెలికాప్టర్‌లో బయలుదేరి హైద్రాబాద్ వెళ్తారు.



## ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు గ్రామంలో వైద్యశిబిరం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::



దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి ఆధ్వర్యంలో ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు గ్రామాలైన మారాయిగూడెం, సిరిగుండం, గ్రామాల్లో బుధవారం వైద్యశిభిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 80 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆరుగురు జ్వరపీడితులను గుర్తించి ఆర్‌డీటీ కిట్‌ల ద్వారా రక్తపరీక్షలు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ప్రజలకు ఎటువంటి ఆరోగ్య సమసస్యలు ఉన్నా .. దగ్గరలో ఉన్న ఆయుష్మ్ ఆరోగ్య కేంద్రానికి అయినా లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి పరీక్షలు నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శైలజ, సుప్రియ, నర్సింహారావు, చలపతి, పలువురు ఆశాలు పాల్గొన్నారు.

**–నర్సాపురం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో**

మండల పరిధిలోని నర్సాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.సుభాష్ ఆధ్వర్యంలో సీతారాంపురం గ్రామంలో ఉచిత వైద్యశిభిరాన్ని నిర్వహించారు. వైద్యసిబ్బంది ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వేను నిర్వహించారు. జ్వర పీడితులకు రక్తపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# త్యాగాల జిల్లాకు న్యాయం చేయాలి

**- నీళ్లందజేస్తానని సీఎం ప్రకటించాలి**

**- న్యాయం జరిగే వరకు పోరాడతాం**

**- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే.షాబీర్‌పాషా, రాష్ట్రకార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి**




**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 14 :**
త్యాగాల జిల్లా భద్రాద్రి జిల్లా అని, త్యాగాల జిల్లాకు సీతారామా ప్రాజెక్టు నీళ్లు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే.షాబీర్‌పాషా, రాష్ట్రకార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి అన్నారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇక్కడి ప్రజలు భూములు, అడవులు నష్టపోయినప్పటికీ చుక్కనీరు అందే పరిస్థితి లేదని అన్నారు. ఇక్కడి నుంచి పక్కజిల్లాకు సీతారామా ప్రాజెక్టు నీళ్లు తీసుకెళ్లడం వలన భద్రాద్రి జిల్లాకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. గోదావరి జలాలను వినియోగంలోకి తేవాలని ప్రాజెక్టు నిర్మించాలని సీపీఐ ఎన్నో పోరాటాలు, ఆందోళనలు, పాదయాత్రలు నిర్వహించిందన్నారు. సీతారామా ప్రాజెక్టుతో జిల్లాను సస్యశ్యామలం చేయాలని అప్పటివరకు పోరాడుతామని అన్నారు. ఇటీవల రాష్ట్రప్రభుత్వం డిస్ట్రిబ్యూషన్ కెనాల్స్ కోసం రూ.వెయ్యికోట్లు ఇస్తామని ప్రకటించారని, ఆ పనులను కూడా వెంటనే ప్రారంభించాలన్నారు. పులుసుబొంత, ప్రగళ్లపల్లి, రోళ్లపాడు, సింగభూపాలెం, మూకమామిడి, మారెళ్లపాడు ప్రాజెక్టులను త్వరగా పూర్తిచేసి రైతులకు నీళ్లు అందజేయాలన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సీతారామా ప్రాజెక్టు నీళ్లను జిల్లాకు ఇస్తానని, ప్రాజెక్టు ప్రారంభోత్సవసభలో ప్రకటన చేయాలని వారు కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ జిల్లా నాయకులు మున్నా లక్ష్మికుమారి, కమటం వెంకన్న, కర్నాటి ప్రసాద్, దుర్గ్యాల సుధాకర్, సోందె కుటుంబరావు, రాములు, సీతారాములు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి నృత్యపోటీల్లో పాల్గొన్న భద్రాద్రి నృత్యకారిణి వైష్ణవి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::




వాగ్దేవి వాయిద్య సంగీత నృత్య కళాక్షేత్రం ఆధ్వర్యంలో వారణాసి, అయోధ్యలో జరిగిన జాతీయ స్థాయి నృత్య పోటీలలో భద్రాచలంకు చెందిన వైష్ణవి పాల్గొని నృత్యప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా వారణాసి శివగంగా, అయోధ్యలో బలరామ అవార్డులను కైవసం చేసుకుంది. చిన్ననాటి నుంచి నృత్యం పట్ల తనకున్న ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు ప్రోత్సహించడంతో ఈ విజయం సాధించడం జరిగిందని వైష్ణవి వెల్లడించింది. తన నాట్యగురువు అయిన నాట్యచారిణి వరలక్ష్మి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వైష్ణవిని భద్రాచలం పట్టణ ప్రముకులు అభినందించి ప్రశంసలు వర్షం కురిపించారు.

# పేద దళితులపై కనికరం చూపండి సీఎం

### ఏళ్ళు గడుస్తున్నా... పట్టాదారు పాసు పుస్తకాలకు నోచుకోని దళితులకు ఇచ్చిన ప్రభుత్వ భూములు

### కనికరం చూపండని వేడుకుంటున్న కొణిజర్ల, చిన్నమునగాల దళితులు





*కొణిజర్ల, ఆగస్టు 14, ప్రభాతవార్త :*
"రెక్కాడితే కానీ... డొక్కడని" ఆ నిరుపేద కూలీ బతుకుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం దృఢ సంకల్పంతో 40ఏళ్ళ క్రితం దళితులకు పాతికో పరకో ప్రభుత్వ భూమిని వరంలా ఇచ్చి సాగు చేసుకుని జీవనం సాగిస్తూ అభివృద్ధి చెందండని ఇచ్చిన భూమికి నేటికీ పట్టాదారు పాస్ పుస్తకాలకు నోచుకొని దుస్థితి కొణిజర్ల మండల పరిధిలో గల మునగాల రెవిన్యూలో దళితుల సమస్యపై ప్రభాతవార్త ప్రతినిధి ప్రత్యేక కథనం....

ఖమ్మం జిల్లా కేంద్రానికి ఆనుకొని ఉన్న కొణిజర్ల మండల పరిదిలో గల మునగాల రెవిన్యూలో అంతర్భాగంగా ఉన్న చిన్నమునగాల గ్రామంలో ఉన్న నిరుపేద దళితులకు గత 40సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల సంక్షేమం పై దృష్టి సారించి, దళితులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాదించాలని కనీస అవసరాలు తీర్చుకునే విధంగా అభివృద్ధి పొందాలని దృఢ సంకల్పంలో భాగంగా దేశవ్యాప్తంగా దళితులకు భూ పంపిణీలో భాగంగా మునగాల రెవిన్యూ పరిధిలో ఉన్న చిన్న మునగాల గ్రామ దళితులకు కూడా సర్వే నెంబర్ 172, 176, 191లలో సుమారు 45ఎకరాల భూమిని, 100కు పై చిలుకు కుటుంబాలకు సమానంగా తలా 20కుంటలు చొప్పున పంచి ఇచ్చారు. నాటి నుండి నేటి వరకు అట్టి దళితులు ఆ భూమిని సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తూ ఉన్నారు. కానీ నేటి వరకు ఇటు భూమికి ఏ విధమైనటువంటి హక్కు పత్రాలు ఇవ్వకపోవడంతో, ప్రభుత్వం ఇచ్చిన పాతిక పరక భూమిని సాగు చేసుకుంటూ మిగతా రోజుల్లో కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తూ ఉన్నారు. ఇట్టి దళజతులు గత 10సంవత్సరాల నుండి మా దళితుల భూములకు పట్టాదారు పాసు పుస్తకాలు ఇచ్చి ఆదుకోవాలని రెవిన్యూ అధికారులు చుట్టూ కాళ్ల అరిగేలా తిరిగినా కూడా వారిపై కనికరం చూపకుపోగా ఈ సమస్య మా పరిదిలో అది కాదంటే మా పరిధిలో అది కాదని రెవిన్యూ అధికారులు దాటవేస్తూ ఉన్నారు. సమస్య ఏంటని గత 10 రోజుల క్రితం ప్రజావాణిలో ధరఖాస్తు చేయగా సంబంధిత రెవిన్యూ అధికారులు పరిశీలించివిషయం జిల్లా కలెక్టర్ పరిధిలో ఉందని, వారే పరిష్కరించాలని, మేము చేసేది ఏమీ లేదని సమాధానం చెప్పారు. ఇట్టి భూమిని ఆయా దళితులకు పంచి ఇచ్చేటప్పుడే వారి వారి పేర్లను రెవిన్యూ రికార్డుల్లో నమోదు చేసి అసైన్డ్ పట్టాలు ఇచ్చారని తెలిపినారని తెలపడం కోసమెరుపు. కాగా ఇట్టి భూములకు మునగాల గ్రామానికి చెందిన దళితులకు గతంలో ఎప్పుడూ కూడా అసైన్డ్ పట్టాలు ఇవ్వలేదని ఆవేదన చెందుతూ వాపోతున్నారు. కాగా ఇంటికి దళితులకు ఇచ్చిన అసైన్డ్ పట్టాలు ఎక్కడా, ఎవ్వరి వద్ద ఆగి ఉన్నాయని, సంబంధిత రెవిన్యూ అధికారులు రికార్డులను పరిశీలించి చూసి సమస్యలు పరిష్కారం చూపవల్సిన అవసరం ఉంది. కానీ ఇట్టి సమస్యపై సంబందిత రెవిన్యూ అధికారులు స్పందించి సమస్యను పరిష్కారం కోసం ఒక అడుగు కూడా ముందుకు వేసే పరిస్థితి లేకపోగా, ఇట్టి సమస్య మా పరిధి కాదని దాటవేస్తూ ఏళ్ళ తరబడి వారిని ప్రదక్షిణలు చేయిస్తూ ఉన్నారు. ఈ సమస్యపై గతంలో పేదలకు వరంలా ఇచ్చిన కాంగ్రెష్ ప్రభుత్వమే నేడు అదే దళితులకు మేలు చేసే ఉద్దేశ్యంతో ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉండడం చేత మా పేద దళితుల సమస్యలు తీరుతాయని, మా జీవితాలు బాగుపడతాయనే ఆశతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మా సమస్య పరిష్కరిస్తారని పలువురు దళితులు వేడుకుంటున్నారు. నడేఉ వైరా నియోజకవర్గ కేంద్రంలో రైతు సదస్సుకు వస్తున్న సీఎం దళితులు ఎదుర్కొంటున్న సమస్యపై స్పందించి సమస్య పరిష్కారమయ్యే విధంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వ భూమిని పొందిన దళితులు కోరుతున్నారు.

..

## సీఎం పర్యటన భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ


*కొత్తగూడెం క్రైం, - ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా పూసుగూడెం వద్ద హెలీప్యాడ్, పంప్‌హౌస్, డెలివరీ పాయింట్, ఇతర పరిసర ప్రాంతాల్లో భద్రత ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు పరిశీలించారు. అనంతరం బందోబస్తు నిమిత్తం అక్కడ విధులకు హాజరవుతున్న పోలీసు అధికారులతో సమావేశమయ్యారు. వారికి కొన్ని సూచనలను, సలహాలను ఇచ్చారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎవరు కేటాయించిన ప్రదేశాల్లో వారు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పరితోష్ పంకజ్, పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్, ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.





## సీతారామ ప్రాజెక్టును పూర్వపు డిజైన్ ప్రకారం నిర్మించాలి...

*కామేపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టును పూర్వపు డిజైన్ ప్రకారమే నిర్మించాలని బిఆర్ఎస్ ఇల్లందు నియోజకవర్గ నాయకులు, కామేపల్లి మండలం కొమ్మినేపల్లి మాజీ సర్పంచ్ మూడు కృష్ణప్రసాద్ నాయక్ బుధవారం డిమాండ్ చేశారు.సీతారామ ప్రాజెక్టు ద్వారా ఇల్లందు, ఖమ్మం నియోజకవర్గంకు నీళ్ళు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఎటువంటి ఆంక్షలు లేకుండా రైతుల రూ.2లక్షల రుణాలను మాఫీ చేయాలని కోరారు.ఎన్నికల నాటి వాగ్ధానాలను ముఖ్యంగా 6గ్యారంటీలు అమలు చేసి చిత్తశుద్దిని చాటుకోవాలని కోరారు.ఉమ్మడి జిల్లాలో గిరిజన, దళిత, బీసీ వర్గాలు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు.కౌలు రైతులపై ఇచ్చిన హామీ కూడా అమలు చేయాలన్నారు.హామీలను అరకొరగా అమలు చేయకుండా పూర్తి స్థాయిలో అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూర్చాలని కోరారు. హామీలను విస్మరిస్తే ప్రజలు రానున్న రోజుల్లో సర్కారుకు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.



### మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన డిఇఓ

*కామేపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం కొమ్మినేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యా శాఖాధికారి సోమశేఖరశర్మ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడంతో పాటు విద్యార్థులతో కలిసి భోజనం చేసి మెనూ అమలును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి పి.జ్యోతి, డీఈవో ఆఫీస్‌కు చెందిన సెక్టోరియల్ అధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

*నేలకొండపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త:*
నేలకొండపల్లి టూ బోదులబండ గ్రామాల మద్యన గల నేషనల్ హైవే ఫ్లయ్ ఓవర్ బ్రిడ్జి క్రింద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మంద్రాజుపల్లి గ్రామంకు చెందిన సంగోజుల వెంకటాచారీ అనే వ్యక్తి కాలుకు తీవ్రంగా గాయాలైనాయి. నేలకొండపల్లి నుంచి బైక్ పైన మంద్రాజుపల్లి గ్రామంకు వెళ్తున్న సంగోజుల వెంకటాచారీని టిప్పర్ వాహనం డీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. తీవ్రంగా గాయపడిన వెంకటాచారిని వైద్యం నిమిత్తం 108 అంబులెన్స్ వాహనంలో ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు.



### రామలక్ష్మణ్ కు ఘన నివాళి



*కొణిజర్ల,ఆగస్టు 14, ప్రభాతవార్త :*
నిబద్ధత కలిగిన ప్రజా నాయకుడు తుప్పతి రామ లక్ష్మణ్ అని కొణిజర్ల మండలం తెలుగుదేశం పార్టీ అద్యక్షుడు తాతా సుధాకర్ బుధవారం పేర్కొన్నారు. కొణిజర్ల మండల పరిధిలోని తనికెళ్ళ గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు తుప్పతి రామలక్ష్మణ్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన విషయం విధితమే. ఈ సందర్భంగా ఆయన దశదినకర్మ తనికెళ్ళ గ్రామ కేంద్రంలో నిర్వహించారు. అనంతరం వివిధ గ్రామాల నుంచి వచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇతర పార్టీల ప్రముఖులు పాల్గొని రామలక్ష్మణ్ చిత్రపటానికి, ఆయన జ్ఞాపకార్థంనిర్మించిన స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొణిజర్ల మండలం తెలుగుదేశం పార్టీలో దశాబ్దాల తరబడి తాతా సుధాకర్ మాట్లాడుతూ...... తెలుగుదేశం పార్టీ లో దశాబ్దాల తరబడి ఉండి సేవ చేసిన ప్రజా నాయకుడని, ఆయన సేవలు మరువలేనివని కొనియాడి తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చి ఓదార్చినారు. ఈ కార్యక్రమంలో తుప్పతి స్టాలిన్, ఉదయ్, కృష్ణయ్య, కొణిజర్ల మండల బీజేపీ అధ్యక్షుడు మల్లికార్జున్, సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్రబాబు, సీపీరావు, పలువురు కాంగ్రెస్ నాయకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పాల్గొని ఘన నివాళులర్పించారు.

### వ్యవసాయ బావిలో పడి మహిళ మృతి

*కామేపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త :*



ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మహిళ మృతి చెందిన సంఘటన కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు.. ఎస్సై బి.సాయికుమార్ కథనం మేరకు ఇలా ఉన్నాయి....ధరంసోతు నాగమణి (45) మధ్యాహ్నం తన వ్యవసాయ చేను వద్ద పనులు చేస్తూ మంచినీటి కోసం వ్యవసాయ బావి దగ్గరికి వెళ్లగా ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి మృతిచెందింది.ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ మృతురాలు తండ్రి తేజవావత్ లాల్య స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయి కుమార్ తెలిపారు.




## ప్రభుత్వం అందించిన రైతు రుణమాఫీలను సద్వినియోగం చేసుకోడి

### -ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

### చేతులమీదుగా రుణచెక్కులు పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించిన రుణమాఫీ సౌకర్యాలను రైతులు సద్వినియోగం చేసుకుని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు అన్నారు. దుమ్ముగూడెం పీఏసీఎస్ కార్యాలయం వద్ద రైతులకు చేసిన రుణమాఫీ తిరిగి రుణాల మంజూరు కార్యక్రమంలో బుధవారం ఆయన పాల్గొని రైతులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం రూ.1.5లోపు రుణాలు ఉన్న రైతులకు రుణమాఫీ చేసిందని, అలాగే రూ.2లక్షల లోపు ఉన్న రుణాలకు త్వరలోనే మాఫీ చేస్తుందని ఆయన తెలిపారు. ఎవ్వరూ అధైర్యపడవద్దని, అందరికి రుణమాఫీలు వస్తాయని ఆయన రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు కిలిమి ఎల్లారెడ్డి, డీసీసీబీ ఏజీఎం జీ.ప్రవీణ్, డైరెక్టర్‌లు యలమంచి శ్రీనివాసరావు, బొల్లి సూర్యచంద్రరావు, బొల్లి వెంకటరావు, కాలువ పూర్ణయ్య, పిచోడి వెంకటేష్, పాయం చలపతి, బ్రాంచ్ మేనేజర్ సీ.హెచ్.త్రిమూర్తులు, సంఘ సీఈవో హిమబిందు, పలువురు పీఏసీఎస్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అడంగల్‌పై తీసుకున్న రుణాలు మాఫీ చేయాలి

### -చెక్కుల పంపిణీ కార్యక్రమంలో

### ఎమ్మెల్యేకు వినతిపత్రం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::

అడంగల్‌పై పంట రుణాలు తీసుకున్న రైతాంగానికి కూడా రుణమాఫీ వర్తింపజేయాలని పట్టాపాస్‌పుస్తకాలు లేని వారికి కూడా రైతు రుణమాఫీ వర్తింపజేసేలా చర్యలు చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం నాయకుడు యలమంచి వంశీకృష్ణ, స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావుకు వినతిపత్రాన్ని సమర్పించారు. దుమ్ముగూడెం పీఏసీఎస్ కార్యాలయం వద్ద రైతులకు రుణమాఫీ చెక్కులను అందించేందుకు వచ్చిన భద్రాచలం ఎమ్మెల్యేను తెలంగాణ రైతు సంఘం నాయకులు కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. భద్రాచలం నియోజకవర్గంలో అనేక మంది రైతులు పట్టాలు పొందలేదని, అడంగల్ మీద రుణాలు తీసుకున్నారని, వారికి రుణమాఫీ వర్తింపజేయాలని ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్ళాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు యలమంచి వంశీకృష్ణ, నాయకులు బొల్లి సూర్యచంద్రరావు, యలమంచి శ్రీనుబాబు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మర్మం చంద్రయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.



## "పొదెంకు" అరుదైన అవకాశం

### -నేడు భూపాలపల్లిలో జాతీయ పతాక ఆవిష్కరణ

### గావించనున్న భద్రాచలం మాజీ ఎమ్మెల్యే

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలం మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర ఫారెస్టు డెవెవ్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పొదెం వీరయ్యకు అరుదైన అవకాశం లభించింది. జయశంకర్‌భూపాలపల్లి జిల్లాలో గురువారం జరగనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకకు ఆయన ముఖ్య అతిధిగా హాజరు కానున్నారు. డా.బీ.ఆర్.అంబేద్కర్ స్టేడియం నందు నిర్వహించే ఈ వేడుకల్లో పొదెం జాతీయ పతాక ఆవిష్కరణ గావించనున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆ జిల్లాలో పొదెం వీరయ్య ప్రొగ్రాం షెడ్యూల్‌ను అధికారికంగా ఖరారు చేశారు. బుధవారం రాత్రికే పొదెం వీరయ్య భూపాలపల్లి జిల్లా గోదావరి గెస్ట్‌హౌస్‌కు కేటీపీపీ సెలపూర్ చేరుకున్నారు. గురువారం ఉదయం పోలీసుల గౌరవ వందనం స్వీకరించనున్నారు. అనంతరం జాతీయ పతాకావిష్కరణ గావిస్తారు. భూపాలపల్లి జిల్లాలో పొదెంకు అధికారికంగా జాతీయ పతాక ఆవిష్కరణ అవకాశం కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించడం పట్ల ఆయన అనుచరుల్లో హర్షతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. పొదెంకు రానున్న రోజుల్లో మరింత చక్కని అవకాశం ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విశ్వసిస్తున్నాయి.

## బీజేపీ ఆధ్వర్యంలో హర్‌ఘర్ తిరంగా యాత్ర

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::



భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ భద్రాచలం మండల కమిటీ ఆద్వర్యంలో తాతగుడి సెంటర్‌లోని సుభాష్‌చంద్రబోస్ విగ్రహాన్ని కడిగి చుట్టుపక్కల ప్రాంతాలను శుభ్రపరిచారు. అనంతరం అంబేద్కర్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రపరిచి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కుంజా ధర్మ మాట్లాడుతూ .. హర్ ఘర్ తిరంగా అభియాన్‌కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని, దేశం కోసం పాటుపడి ప్రాణాలు అర్పించిన మహనీయులను స్మరించుకోవాలని అన్నారు. మండల అధ్యక్షుడు ములిశెట్టి రామ్మోహన్ రావు, అనుబంధ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ మహిళల కోసం కుట్టు మిషన్‌లు త్వరలో పంపిణీ

### -డీసీసీ మైనార్టీ సెల్ చైర్మన్ మహమ్మద్ ఖాన్

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



భద్రాద్రికొత్తగూడె జిల్లా నియోజకవర్గాలలో ఒక్కొక్క నియోజకవర్గానికి 100 చొప్పున నిరుపేద మైనార్టీ మహిళల కోసం కుట్టుమిషన్‌లు మంజూరు అయ్యాయని, మొత్తం 500 కుట్టుమిషన్లు జిల్లాకు వచ్చాయి. వాటిని జిల్లాలోని నియోజకవర్గాల ఎంపీడీవోల, మున్సిపల్ కమిషనర్‌లకు అందజేశారు. ఇంతలోనే ఎన్నికల కోడ్ రావడంతో లబ్ధిదారులకు పంపిణీ జరగలేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖాన్, తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మొహమ్మద్ ఉబేదుల్లా కొత్వాల్‌తో మాట్లాడడం జరిగిందన్నారు. రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మొహమ్మద్ ఉబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వంతో కుట్టు మిషన్‌ల పంపిణీ చేసే చర్చలు జరుపుతున్నామని, ఈనెల ఆఖరిలోపు లబ్ధిదారులకు కుట్టు మిషన్‌లు పంపిణీ చేసే చర్యలు చేపడతాము, ఎవరు ఆందోళన చెందాల్సిన పని లేదు అని, లబ్ధిదారులందరికీ కుట్టు మిషన్‌లు అందుతాయని తెలిపారు.

## దుమ్ముగూడెం మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::



భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు దుమ్ముగూడెం మండలంలో బుధవారం సుడిగాలి పర్యటన చేశారు. మండల పరిధిలోని దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న పీఏసీఎస్ కార్యాలయం వద్ద రైతు రుణమాఫీ చెక్కులను అందించిన అనంతరం గ్రామంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగితెలుసుకున్నారు. అనంతరం కళాశాల సిబ్బందితో మాట్లాడారు. జూనియర్ కళాశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు అయ్యేలా చర్యలు చేపడతానని, అధ్యాపకులు, సిబ్బందికి ఆయన హామీ ఇచ్చారు. అనంతరం దుమ్ముగూడెం గోదావరి వద్ద ఉన్న ఎస్‌ఎల్‌ఎస్ మినీ హైడెల్ ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టును పరిశీలించారు. ప్రస్తుతం అవుతున్న పవర్ జనరేషన్ తదితర వివరాలను ప్రాజెక్టు మేనేజర్ జనార్థన్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రాజెక్టు గోదావరి పరిసర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట దుమ్ముగూడెం సీఐ అశోక్‌బాబు, మాజీ జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు లంకా శ్రీనివాసరావు, పూజారి సూర్యచంద్రరావు, పిలకా వెంకటరమణారెడ్డి, దర్శి సాంబశివరావు, తోట రమేష్, బత్తుల శోభన్‌బాబు, సోడి చంటిబాబు, రంజిత్, సోడె తిరుపతిరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## వేతనాలు చెల్లించేంత వరకు సమ్మె విరమించేది లేదు

### -రెండవ రోజు కొనసాగిన

### ఏరియా ఆసుపత్రి కార్మికుల సమ్మె

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

ఆసుపపత్రి కార్మికుల వేతనాలను చెల్లించేంత వరకు సమ్మె విరమించేంది లేదని కార్మికులు చేస్తున్న పోరాటానికి సీపీఐ(యం) సంపూర్ణ మద్దతు ఇచ్చి అండగా నిలుస్తుందని సీపీఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. బుధవారం భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల చేస్తున్న సమ్మె శిభిరాన్ని రెండవ రోజు మచ్చ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. కార్మికులకు గత మూడు నెలల నుంచి జీతాలు ఇవ్వకపోవడంతో ఆకలితో అలమటిస్తున్నారని, అప్పులు కూడా ఇచ్చేవారు లేక అవస్థలు పడుతున్నారని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని చెప్పి చేస్తున్నా పనిభద్రత కల్పించాలని తదితర డిమాండ్‌లతో అనేక సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్నా గత ప్రభుత్వం కానీ, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కానీ పెడ చెవిన పెడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు, అధికారులు, ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుని వెంటనే మూడు నెలల పెండింగ్‌లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.బీ.నర్సా రెడ్డి అధ్యక్షతన వహించగా సీపీయం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, నాయకులు శరత్‌బాబు, వై.వీ.రామారావు, పీ.సంతోష్, నాగరాజు, లక్ష్మణ్, రమాదేవి, రమణమ్మ, గీత ,నిర్మల, కుమారి, మెహబూబ్, నాగరాజు, నరసింహారావు, నాగేంద్ర, భాస్కర్, రమేష్, కార్మికులు పాల్గొన్నారు.



## సీఎం స్పష్టమైన హామీ ఇవ్వాలి



*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 14 - ప్రభాతవార్త:*

జిల్లాలో నిర్మిస్తున్న సీతారామా ప్రాజెక్టు ద్వారా జిల్లాకు రావాల్సిన నీటి వాటాను గురువారం సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టమైన హామీతో ప్రకటించాలని, ఎప్పటి వరకు నీరు అందించేది తెలియజేయాలని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. ప్రాజెక్టుపై మాట్లాడటానికి రైతు సంఘాలకు అవకాశం ఇవ్వాలని, లేనియెడల రైతు సంఘాల నాయకులే ముఖ్యమంత్రి దగ్గరికి వస్తారని, సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు కాసాని ఐలయ్య, ముత్యాల విశ్వనాథం, జాటోత్ కృష్ణ, నాగేశ్వరరావు, ఊక్లా నాయక్‌లు హెచ్చరించారు. బుధవారం స్థానిక మంచికంటి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. 18600 కోట్లతో నిర్మితమవుతున్న సీతారామా ప్రాజెక్టు ప్రభుత్వం చెప్పిన లెక్కల ప్రకారం రూ.8600 కోట్లు మాత్రమే ఇప్పటి వరకు ఖర్చుయ్యాయని, ఇంకా పదివేల కోట్లు ఖర్చు పెట్టాల్సిన అవసరం ఉందని అటువంటి దశలో హడావుడిగా ప్రాజెక్టుని నిర్మించాల్సిన అవసరం ఏమీ వచ్చిందని వారు ప్రశ్నించారు. నేడు ఉమ్మడి జిల్లా మంత్రులుగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు, భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు తమ స్వార్థ ప్రయోజనం కోసం ఈ జిల్లాకి రావాల్సిన నీటి వాటాలను పక్కన పెట్టి గోదావరి వరదలతో వచ్చిన నీటిని సాగర్‌కి లింక్ చేసి తరలించడం ఈ జిల్లాని మోసం చేయడం కాదని వారు ప్రశ్నించారు. ఈ జిల్లా నుంచి పుట్టి పెరిగిన రాజకీయంగా తయారైన తుమ్మల నాగేశ్వరరావు ఈజిల్లాకి ద్రోహం చేయడం సరైంది కాదని అన్నారు. ఈ సీతారామా ప్రాజెక్టు ద్వారా నీరు ఇవ్వాలంటే సీతమ్మ సాగర్ పూర్తి కాకుండా ఇవ్వడం సాధ్యం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు అన్నవరపు సత్యనారాయణ, చంద్రా నరేంద్రకుమార్, చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, పి.సతీష్, రాంచందర్, చంద్రశేఖర్, మల్లికార్జున్‌రావు, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీల సమస్యలపై సీఎం దృష్టి పెట్టాలి



*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 14 - ప్రభాతవార్త:*

జిల్లాలో గురువారం జరిగే సీఎం రేవంత్‌రెడినడ పర్యటనలో ఆదివాసీల సమస్యలపై దృష్టి సారించి స్పష్టమైన హామీ ఇవ్వాలని ఆదివాసీ ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణదొర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలోని సీతారామా ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను మైదాన ప్రాంతాలకు కాలువల ద్వారా తరలిస్తూ జిల్లాలోని ఏజెన్సీ 5 నియోజకవర్గాలకు అందకపోవడం కడు శోచనీయమని అన్నారు. ఆ గోదావరి జలాలు జిల్లాలోని అన్ని ఆదివాసీ గ్రామల్లో పంట పొలాలకు అందే విధంగా ప్రాజెక్టు రీ డిజైన్ చేయాలని కోరారు. పార్ట్‌టైె గిరిజన ఉద్యోగ, ఉపాధ్యాయులను వెంటనే తిరిగి వివిధ ఖాళీల్లో విధుల్లో తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వీకే వర్క్‌షాప్‌ను సందర్శించిన ఏఐటీయూసీ బృందం



*రుద్రంపూర్, ఆగస్టు 14 - ప్రభాతవార్త:*

సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బృందం కొత్తగా కడుతున్న వీకే వర్క్‌షాప్‌ను సందర్శించడం జరిగింది. అక్కడ జరుగుతున్న పనులు అధికారులు, అక్కడ పనిచేస్తున్న కార్మికులను పనులు ఏ విధంగా జరుగుతూన్నాయని అడిగి తెలుసుకున్నారు. కొత్తగా కడుతున్న దుర్గమ్మ గుడి వివరాలు తెలుసుకోన్నారు. క్యాంటీన్, రెస్ట్ షెల్టర్ ఏర్పాటు తదితర వాటిని ఏర్పాటు చేయాలని అధికారులకు కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ వీరస్వామి, గట్టయ్య, కే.రాములు, నాగేశ్వరరావు, శ్రీనివాస్, మధు కృష్ణ, మురళి పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో హాట్స్ కిచెన్ రెస్టారెంట్‌ను ప్రారంభించిన కంచర్ల



*కొత్తగూడెం అర్బన్, ఆగస్టు 14 - ప్రభాతవార్త:*

స్థానిక విద్యానగర్‌కాలనీ బైపాస్‌రోడ్ వద్ద హాట్స్ కిచెన్‌ను మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు బుదవారం ప్రారంభించారు. రెస్టారెంట్ ప్రత్యేకత ఫ్యామిలీతో విచ్చేసిన కుటుంబీకులకు వెజ్, నాన్‌వెజ్, షీ ఫుడ్, పుల్కా, బటర్ నాన్ లాంటి రుచికరమైన వంటకాలు సరమైన ధరలకు లభిస్తున్నాయని నిర్వాహకులు తెలిపారు. కొత్తగూడెం ప్రజానీకం హాట్స్ కిచెన్‌కు విచ్చేసి రుచులను ఆస్వాదించాలని వారు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆళ్ల మురళి, ఎండీ రజాక్, టీబీజీకేఎస్ నుంచి కూసన వీరభద్రం, సకినాల సమ్మయ్య, బోయపాటి నాగేశ్వరరావు, నాగఏఉశ్వరరావు, రాజేశ్వరరావు, చిలక రాజయ్య, ఆంతోటి నాగేశ్వరరావు, ప్రరభాకర్, నవీన్, రమాకాంత్, బండి భాస్కర్, నర్సింహా, రాజేష్, ఎలక చందర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కోర్టులో ఐఎల్‌పీఏ గోడపత్రిక ఆవిష్కరణ



*కొత్తగూడెం లీగల్, ఆగస్టు 14 - ప్రభాతవార్త:*

ఇండియన్ లీగల్ ప్రొఫెసన్ అసోసియేషన్ (ఐఎల్‌పీఏ) ఆధ్వర్యంలో హైదరాబాద్ మసబ్‌ట్యాంక్‌లో ఉన్న జవహర్‌లాల్ నెహ్రు ఫైనాన్స్ యూనివర్సిటీ ఆడిటోరియంలో ఈ నెల 25వ తేదీన జరిగే ఓబీసీ అడ్వకేట్స్ కన్వెన్షన్‌ను విజయవంతం చేయాలని కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కోర్టు ఆవరణలో ఇందుకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. 25వ తేదీ ఉదయం 9 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు ఈ కన్వెన్షన్ జరగనుందని, న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ముఖ్య అతిథులుగా మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, హానరబుల్ జస్టిస్ సూరేపల్లి నందా, బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావులు పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గాజుల రాంమూర్తి, సూరెడ్డి రమణారెడ్డి, కటకం పుల్లయ్య, కిషన్‌రావు, జనపరెడ్డి గోపీకృష్ణ, రావిలాల రామారావు, సింగు ఉపేందర్, కర్నెకంటి శ్రీధర్, నరేందర్, జయరాజు, బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మెండు రాజమల్లు, సాధిక్‌పాషా, సునీల్, పి.నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ యువజన సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



*పాల్వంచ టౌన్, ఆగస్టు 14 - ప్రభాతవార్త:*

నేతాజీ యువజన సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం నేతాజీ యువజనర సంఘం 32వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పాల్వంచ పట్టణ పరిధిలోని వనమా కాలనీలోని ఆ సంఘం కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్‌జేకే అహ్మద్ అధ్యక్షత వహించారు. డాక్టర్ సోమరాజు దొర పాల్గొని కేక్ కట్ చేరశారు. సుబాష్‌చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల కొండలరావు, సీనియర్ జర్నలిస్టు జైనుల్లా బుద్దీన్, డాక్టర్ సోమరాజు దొర, డాక్టర్ నామా బుచ్చయ్యలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రషద్, మంజూర్, సాలి భాస్కర్, బండి సుధాకర్, శ్రీపాద సత్యనారాయణ, శనగ రాంచందర్‌రావు, సయ్యద్ అక్బర్, సయ్యద్ నుమాన్, ఎండీ అంజద్ పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## విద్యాహక్కు చట్టంను పటిష్టంగా అమలు చేయాలి

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 14 - ప్రభాతవార్త:*



విద్యాహక్కు చట్టం 2009ను పటిష్టంగా అమలు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జరిగిన నియోజకవర్గ సమీక్ష సమావేశానికి ఆయన మ ఉఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యను ఒక వ్యాపారంగా మారుస్తూ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలోనే యూనీఫామ్స్, బుక్స్ అమ్ముతున్న, విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నా విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలల వారు ఇచ్చే మామూళ్లకు అలవాటు పడి చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇది సరైంది కాదని అన్నారు. మార్పు కోసం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యాహక్కు చట్టం 2009ని పకడ్బందీగా అమలు చేఉయాలని కోరారు. ఈ సమావేశంలో గంధం మల్లికార్జున్‌రావు, కాంపాటి నరేష్, మాలోత్ వీరు నాయక్, తడికమళ్ల దిలీప్, రంజిత్‌లు పాల్గొన్నారు.

## త్వరలోనే ఆర్‌సీఎం చర్చి - హేమచంద్రాపురం రోడ్డు మరమ్మతులు ప్రారంభం: షాబార్‌పాషా

*- హామీతో ధర్నా విరమించిన శేషగిరినగర్ వాసులు*

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 14 - ప్రభాతవార్త:*



గుంటలు మయంగా మారిన ఆర్‌సీఎం చర్చి నుంచి హేమచంద్రాపురం వరకు ఉన్న సింగరేణి బైపాస్‌రోడ్డు మరమ్మతు పనులు త్వరలో ప్రారంభం అవుతాయని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. రోడ్డుపై నిరసన తెలుపుతున్న స్థానికులను కలుసుకొని మాట్లాడారు. సంబంధిత సింగరేణి సివిల్ విభాగం జీఎంతో ఫోన్‌లో మాట్లాడఆరు. రోడ్డు సమస్యను ముందే గుర్తించి రెండు వారాల క్రితమే ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హైదరాబాద్‌లో సీఎండీని స్వయంగా



కలిసి రోడ్డు సమస్యను వివరించడంతో పాటు లేక అందించారని తెలిపారు. కొద్ది రోజుల్లోనే పనులు ప్రారంభమై సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. హామీతో స్థానికులు ఆందోళనను విరమించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, స్థానికులు రత్నకుమారి, కిషన్, కన్న, ధర్మ, రమేష్, లక్ష్మీ పాల్గొన్నారు.

# రెండో రోజు మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె





ములకలపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త: ములకలపల్లి మండలంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ రెండో రోజు పర్యటించి మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో బుధవారం మండలంలోని పూసుగూడెం పంచాయతీ, వికె రామవరం పంచాయతీ, ములకలపల్లి, సీతారామపురం పంచాయతీ పంచాయతీల్లో పర్యటించిన జారె లబ్దిదారులకు ప్రభుత్వం నుండి మంజూరి కాబడిన 2వ విడత కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కులను చెక్కులను నేరుగా వారి గృహాలకు వెళ్ళి అందజేశారు. ఈ క్రమంలో మండలంలోని వికె రామవరం పంచాయతీ కొత్తూరు గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ ట్రీట్‌మెంట్ పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న కోర్స అరవింద్‌ను జారె పరామర్శించారు. బాలుడికి మెరుగైన వైద్యం అవసరమైతే తనను సంప్రదించాలని తన ద్వారా ఉచిత ట్రీట్‌మెంట్ చేపిస్తానని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఇదే క్రమంలో గతంలో వారు ఖర్చుపెట్టిన డబ్బులను తిరిగి వారికి సిఎంఆర్ఎఫ్ రూపంలో అందించడానికి కావలసిన దరఖాస్తులను తనకు అందించాలని వారికి జారె తెలియజేశారు. ఇదిలా ఉండగా ప్రతీ గ్రామంలో ఎమ్మెల్యే జారెకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. గ్రామాల్లో వృద్ధులను, చిన్నారులను, మహిళలను ఆప్యాయంగా పలకరించుకుంటూ వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. ఏ సమస్య వచ్చినా తనకు తెలపాలని పలువురితో జారె పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో తహశీల్దార్ పుల్లారావు, ఎంపిడిఓ నాగలక్ష్మి, ఎంపిఓ లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్‌రావు, మాజీ సర్పంచ్‌లు కారం సుధీర్, సున్నం సుధాకర్, కీసరి శ్రీను, గాదె తిరపతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొప్పుల రాంబాబు, పోరంపల్లి చెన్నారావు, గుంపున రవితేజ, శేషగిరి, మడకం నర్సింహారావు, దుగ్గి సంపత్, రాజేష్, సాయిరామ్, కవులూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హరీశ్‌రావు,కేటీఆర్ అసత్య ప్రచారాలను తిప్పికొట్టండి

## విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే డా. మట్టా



సత్తుపల్లి,ఆగస్టు 14, ప్రభాతవార్త: గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీతారామ ప్రాజెక్టు పనులు నీరుగారాయని,కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అపర భగీరథ యత్నం చేస్తూ సీతారామ ప్రాజెక్టు కల సాకారం కోసం వారి అనుభవంతో సంబంధితశాఖ అధికారులతో మాట్లాడి ప్రాజెక్టు పనులు పూర్తి స్థాయిలో చేసి నేడు రైంతాంగానికి గోదావరి జలాలను తీసుకొస్తున్నారని అట్టి కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌లు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు ప్రజలు తిప్పి కొట్టాలని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి పిలుపునిచ్చారు. బుధవారం సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టును ఆనాడు పట్టించుకున్న నాయకులు ఖమ్మం జిల్లాలో లేరన్నారు. రైతుల 100 సంవత్సరాల కలను కాంగ్రెస్ రాష్ట్ర ముఖ్యమంత్రి సిఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రివర్యులు భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సమాచారశాఖ మంత్రి పొగులేటి శ్రీనివాసరెడ్డిల కృషితో గడప గడపకు తెలుకొరి వాని అనుభవంతో కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో బీఆర్ఎస్ హయాంలో నిలిచి పోయిన పనుల గురించి పూర్తి స్థాయిలో పరిశీలించి పనులు త్వరిత గతిన అయ్యే విధంగా

కృషి చేసి నేడు ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను రైతంగానికి అందించే సమయానికి బీఆర్ఎస్ మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌లు చేస్తున్న అబద్దపు, దుస్ప్రచారాలను ప్రజలు, రైంతాంగం తిప్పి కొట్టాలని ఎమ్మెల్యే డా. రాఘమయి పిలుపునిచ్చారు. గోదావరి జలాలు మన ప్రాంత పొలాలకు నీళ్ల అందిస్తే మరో కోనసీమగా మారి రైతుల జీవితాల్లో మరో సువర్ణ అధ్యయనం మొదలవుతుందని దీనికి నాంది మన వ్యవసాయశాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అని అన్నారు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకులు కళ్లబొల్లి మాటలు కట్టబెట్టి తప్పుడు మాటలు, తప్పుడు ప్రచారాలు మానుకొని క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే డా.మట్టా రాఘమయి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్, ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సొసైటీ ఉపాధ్యక్షుడు గాదె చెన్నారావు, మండల పార్టీ అద్యక్షుడు శివవేణు, మున్సిపల్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నర్సింహారావు, ఉడతనేని అప్పారావు, కార్యకర్తలు పాల్గొన్నారు. ..



## భద్రాద్రి రామయ్య పంచామృతాభిషేకం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఉత్సవమూర్తులకు బుధవారం ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని పంచామృతాభిషేకం నిర్వహించారు. ప్రతి బుధవారం ఈ తంతును వైభవంగా నిర్వహించనున్నట్లు అర్చకస్వాములు తెలిపారు. రామయ్య అభిషేక మహోత్సవాన్ని భక్తులు వీక్షించి తరలించారు.

## ముంపు బాధిత పాస్టర్‌లకు ఆర్థిక సహాయం



బూర్గంపహాడ్ ప్రభాతవార్త: సికింద్రాబాద్‌కు చెందిన షిలోహు మిషనరీ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో గోదావరి వరద ముంపు ప్రాంతాలైన వీఆర్‌పురం, కూనవరం, బూర్గంపహాడ్, కుకునూరు, వేలేరుపాడు మండలాలకు చెందిన 50 మంది పాస్టర్‌లకు రూ.2,05,000 విలువ కలిగిన బియ్యం, నిత్యవసర సరుకులను అందజేశారు. బూర్గంపహాడ్ మండలం సారపాకలోని సీయోను ప్రేయర్ హౌస్ చర్చిలో గోదావరి ముంపు బాధిత పాస్టర్‌లకు వీటిని షిలోహు మిషనరీ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు పాస్టర్ యోజెస్ ములక అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ టిఎస్ జాషువా, పాస్టర్ డి.పెద్దారావు, పాస్టర్ టి.మహిమకుమార్, ఇమ్మానుయేల్, ఎం.చరణ్ తదితరులు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## గానుగపాడు సహకార సొసైటీలో కొత్త రుణాలు మంజూరు



చంద్రుగొండ, ఆగస్టు 14 - ప్రభాతవార్త: గానుగపాడు సహకార సంఘం సొసైటీ కార్యాలయంలో రైతులకు కొత్త రుణాలను సొసైటీ చైర్మన్ చెవుల చందర్‌రావు అందజేశారు. బుధవారం మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలోసొసైటీ చైర్మన్ చెవుల చందర్‌రావు పాల్గొని రైతులకు నూతన రుణాలకు సంబంధించిన చెక్కులను పంపిణీ చేశారు. ప్రభుత్వం ఇటీవలే రైతులకు రూ.లక్షాయాభై వేల లోపు ఉన్న రుణాలను రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు. అందులో భాగంగా గానుగపాడు సహకార సంఘంలో రుణాలు మాఫీ అయిన వారిలో 336 మందికి రూ.1.30 కోట్ల కొతనత రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పసుపులేటి వెంకటేశ్వర్లు, సీఈవో లంక నరసింహారావు, రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీలో జరిగిన పనులపై సామాజిక తనిఖీ గ్రామసభ



చంద్రుగొండ, ఆగస్టు 14 - ప్రభాతవార్త: 2023-24 ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై బుధవారం చంద్రుగొండ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో ఉపాధిహామీలో జరిగినటువంటి అభివృద్ధి పనులు, ఉపాధి హామీ కూలీల వేతనాలు, వివరాలను గ్రామస్తుల నుంచి నేరుగా తెలుసుకోవడం జరిగింది. ఉపాధి హామీ పథకం కింద నాటిన మొక్కలు 40 శాతం చనిపోయాయని, ఆడిట్ సభ్యులు వివరించారు. ప్రజల నుంచి పూర్తి వివరాలు సేకరించిన అనంతరం ఈ నెల 16న చంద్రుగొండ రైతు వేదికలో అన్ని పంచాయతీల్లో జరిగిన పనులపై ఆడిట్ ఉంటుందని అన్నారు. ఎంపీడీవో అశోక్, ఎంపీవో ఖాన్, పంచాయతీ కార్యదర్శి రాజేందర్, మాజీ జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డిలు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిగా రాజేందర్



చంద్రుగొండ, ఆగస్టు 14 - ప్రభాతవార్త: చంద్రుగొండ మేజర్ పంచాయతీ నూతన కార్యదర్శిగా రాజేందర్ బాధ్యతలు స్వీకరించారు. బుధవారం చంద్రుగొండ పంచాయతీ కారఆ్యలయంలో ఎంపీడీవో అశోక్ చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. రాజేందర్ లక్ష్మీదేవిపల్లి మండలం అనిశెట్టిపల్లి పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూ బదిలీపూఐ చంద్రుగొండకు వచ్చారు,. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఉపేందర్‌కు ఖమ్మం జిల్లా కూసుమంచి మండలానికి బదిలీ చేశారు.

## వైరా అభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రత్యేక నిధులు మంజూరుచేయాలి

*వైరా, ఆగస్ట్14,ప్రభాతవార్త:*



ఆగస్ట్15న వైరా నియోజకవర్గ కేంద్రంలో రైతు సభలో ముఖ్యమంత్రి వైరా అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. బుధవారం వైరా మండలం ముసలిమడుగు గ్రామంలో రైతునేత నర్వనేని సత్యనారాయణ మూడో వర్ధంతి ఘనంగా నిర్వహించారు. నర్వనేని సత్యనారాయణ స్మారక స్థూపం వద్ద చిత్రపటానికి నర్వనేని పద్మావతి, బొంతు రాంబాబు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సిపిఎం జెడా గ్రామశాఖ కార్యదర్శి, మాజీ సర్పంచ్ షేక్ మొహిద్దీన్ ఆవిష్కరించారు. సిపిఎం మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో స ఇపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుబొంతు రాంబాబు, సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు సామినేని రామారావు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల్లో నిబద్ధతతో పనిచేసిన నర్వనేని సత్యనారాయణ జీవితం ఆదర్శనీయం అన్నారు. వైరా నియోజకవవర్గ కేంద్రంలో ముఖ్యమంత్రి సభ సందర్భంగా వైరా ప్రాంత ప్రజజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం వైరా సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు ప్రకటించాలని కోరారు. వైరా రింగు రోడ్డు నుంచి తల్లాడ వైపు జాతీయ రహదారి రెండువైపవులా డ్రైనేజీ నిర్మాణం, వాసవి కళ్యాణ మండపం రహదారి డ్రైనేజీ, రోడ్డు నిర్మాణం, కిరాయి ఇళ్ళలో నివాసం ఉంటూ సొంత స్థలాలు లేని నిరుపేదలు నివాసం కోసం మోడల్ కాలనీ నిర్మాణం, వైరా రిజర్వాయర్ చుట్టూ ట్యాంక్‌బండ్ నిర్మాణం ప్రభుత్వ పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాల నిర్మాణం, వైరా బస్టాండ్, గురుకుల పాఠశాల ఎదురుగా ప్రభుత్వ దుకాణాల సముదాయం నిర్మాణం, డంపింగ్‌యార్డ్ నిర్మాణంకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు. రైతు రుణమాఫిలో ఉన్న సమస్యలు పరిష్కారం చేసి బ్యాంకులో అప్పు ఉన్న ప్రతి రైతుకు రుణమాఫి చేయాలని అన్నారు. వైరాలో చెరకు పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయాలని, పామాయిల్ టన్నుకు రూ.20వేలు మద్దతు ధరల ప్రకటించాలని రాంబాబు, రామారావు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, సిపిఎం సీనియర్‌నాయకులు మచ్చా మణి, వనమా చిన్న సత్యనారాయణ, చింతనిప్పు చలపతిరావు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బాజ్జోజు రమణ, నల్లమల కోటేశ్వరరావు, చింతనిప్పు చంద్రరావు, కుటుంబ సభ్యులు నర్వనేని కృష్ణయ్య, వెంకట్రావు, శ్రీనివాసరావు, సుధాకర్, రజిని, మద్దినేని బాలగోపాల్, గుమ్మా నర్సింహారావు, గుడిమెట్ల మోహన్‌రావు, గూడూరు రమణారెడ్డి, యనమదినద రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ ఆస్తులను వేలం వేసి బాధితులకు డబ్బులు చెల్లించాలి

*వైరా, ఆగస్ట్14,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలోని అగ్రిగోల్డ్ ఆస్తులను వేలం వేసి బాధితులకు డబ్బులు చెల్లించి న్యాయం చేస్తామని ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని అగ్రిగోల్డ్ బాధితుల సంఘం వైరా నియోజకవర్గ ఇంచార్జి యర్రా బాబు, తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుడిమెట్ల రజిత డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో అగ్రిగోల్డ్ బాధితుల సంఘం వైరా అధ్యక్షులు యామాల గోపాలరావు అధ్యక్షతన జరిగిన అగ్రిగోల్డ్ బాధితులు, ఏజెంట్ల సమావేశంలో యర్రా బాబు, గుడిమెట్ల రజిత మట్లాడుతూ 1995లో ప్రారంభించబడిన అగ్రిగోల్డ్ కంపెనీలో డిపాజిట్ చేస్తే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రంలో దాదాపు రూ.5000కోట్లు డిపాజిట్లు వసూలు చేశారని అన్నారు. 2015లో డిపాజిట్‌దారులకు డబ్బులు తిరిగి ఇవ్వాల్సి వచ్చినప్పుడు అగ్రిగోల్డ్ మేనేజ్‌మెంట్ చేతులెత్తేసిందని, మేనేజ్‌మెంట్‌ను అరెస్ట్ చేసి గత ప్రభుత్వాలు చేతులు దులుపుకున్నాయన్నారు. తమ కష్టార్జితాన్ని నష్టపోయామని, మోసపోయామని అనుకున్న కొంతమంది డిపాజిట్‌దారులు ఆత్మహత్యలు చేసుకున్నారని, మరి కొంతమంది డిపాజిట్‌దారులు వారిని చేర్పించిన ఏజెంట్ల ఇళ్ళ మీద దాడులు చేసి కొట్టారని అన్నారు. డిపాజిట్‌దారులు ఒత్తిడితో రాష్ట్ర ప్రభుత్వాలు అగ్రిగోల్డ్ ఆస్తులను జప్తు చేసి బాధితులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కాని ఆచరణలో ఒక ఆంధ్రప్రదేశ్‌లో తప్ప ఎక్కడ డిపాజిట్‌దారులకు డబ్బులు రాలేదు. తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ బాధితులు దాదాపు 5లక్షల మంది ఉన్నారు. వారి మొత్తం డిపాజిట్లు రూ.500 కోట్లు వరకు ఉంటాయి. తెలంగాణలో అగ్రిగోల్డ్ ఆస్తులు రూ.1000కోట్లకు పైగా ఉన్నాయి. అగ్రిగోల్డ్ కంపెనీ మూతబడి 9 సంవత్సరాలు గడిచినా సమస్య పరిష్కారం కాలేదు. ఎన్నికల సమయంలో అగ్రిగోల్డ్ బాధితులు రేవంత్‌రెడ్డిని కలిసినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని,



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మిట్టపల్లి రాఘవరావు, గారపాటి అశోక్, కొండా, ముత్యాలరాజు, కొండా రామకృష్ణ, దాసరి హరీష్, ఇజ్జగాని నాగేశ్వరరావు, వేణు, సైదులు, పద్మ, రాజు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళను పేదలకు పంపిణీ చేయాలి



*నేలకొండపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి గ్రామంలో అసంపూర్తి నిర్మాణాలతో నిరుపయోగంగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళ నిర్మాణాలను వెంటనే పూర్తి చేసి నిరుపేదలకు పంపిణీ చేయాలని నేలకొండపల్లి పట్టణ సిపిఎం కార్యదర్శి మందడపు మురళీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. బుధవారం నేలకొండపల్లి పట్టణ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సిపిఎం నాయకుల బృందం స్దానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో అసంపూర్తి నిర్మాణాలతో నిరుపయోగంగా ఉన్న 48 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళను పరిశీలించారు. ఈ సందర్బంగా మందడపు మురళీకృష్ణ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన డబుల్ బెడ్ ఇళ్ళ పథకం ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అసంపూర్తి నిర్మాణాలతో నిరుపయోగంగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. ఏళ్ళు గడుస్తున్నా ఇళ్ళ నిర్మాణంను పూర్తి చేయకపోవడం వలన అవి కాస్తా అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారాయని ఆయన చెప్పారు. అసంపూర్తి ఇళ్ళ నిర్మాణంతో లక్షల రూపాయలు ప్రజాధనం వృధా అవుతోందని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అసంపూర్తి నిర్మాణాలతో నిరుపయోగంగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేసి పేదలకు పంపిణీ చేయకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, నాయకులు పెద్దరాజు నరసయ్య, చారీ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎన్నికల సన్నాహక సమావేశం



*ఎర్రుపాలెం, ఆగస్టు 14, ప్రభాతవార్త :*

ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుదాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ ఎన్నికల సన్నాహక సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్బంగా జరిగే యువజన కాంగ్రెస్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్ధులను గెలిపించాలని కోరారు. యువత హక్కును కాపాడే గొంతుగా... భరోసా కల్పించడంలో నావంతుగా కృషి చేస్తానని జిల్లా యువజన కాంగ్రెస్ అభ్యర్ది వెజెండ్ల సాయికుమార్, మండల యువజన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అభ్యర్ది వెజండ్ల సాయికుమార్, నియోజకవర్గ అభ్యర్ది తుమాటి నవీన్‌రెడ్డి, మండల అభ్యర్ది దేవరకొండ రాజీవ్‌గాంధీ, మండల యువజన కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జ్జిలు, వివిధ అనుబంద సంఘం నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు తదితర నాయకులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## గ్రామీణ వైద్యులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన



*బోనకల్, ఆగస్టు 14, ప్రభాతవార్త :*

జిల్లా అధికారులు, మండల తహశీల్దార్ ఆదేశాల మేరకు బుధవారం బోనకల్ మండల గ్రామీణ వైద్యులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా గ్రామీణ వైద్యులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించి ఫీవర్ కేసులు నమోదు అయినప్పుడు వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి తెలిపారు. ఈ సందర్భంగా ఎటువంటి ఐవి అటెండనన్స గానీ ఐవి ఎప్ఎల్‌యుఐడీఎస్ కానీ వాడొద్దని ఫసన్ట ఎయిడ్ ట్రీట్మెంట్ వరకు ఇచ్చి పీహెచ్‌సీ కి రిఫర్ చేయవల్సిందిగా కోరారు. గ్రామాల్లో అందరూ పేద ప్రజలు ఉంటారు. కావున ప్రైవేట్ హాస్పిటల్‌లకు పంపకుండా గవర్నమెంట్ సేవలు వినియోగించుకొనుటకు ప్రజల్లో అవగాహన కల్పించమని కోరారు. గ్రామాల్లో ఉండే సిబ్బందితో సమన్వయం చేసుకొని ఫీవర్ సీజన్ నుండి మనలని మనం అలాగే ప్రజలు సహాయ సహకారాలు అందజేయమని కోరారు. ఈ సందర్భంగా పాల్గొన్న కొండల్‌రావు, జిల్లా అధ్యక్షులు ఆర్ఎంపీ సంఘం, హుస్సన్ ఆర్ఎంపీ జిల్లా అద్యక్షులు మైనార్టీ విభాగం వారు మాట్లాడి ప్రభుత్వం సిబ్బందికి అందరూ సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ఎంపీ సంఘం అధ్యక్షులు , ఇతర గ్రామీణ వైద్యులు, సీహెచ్‌వో శ్రీనివాసరావు, సూపర్‌వైజర్ ధానయ్య, పీమేల్ సూపర్‌వైజర్స్ లక్ష్మీ, శోభ, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## వార్షిక పవిత్రోత్సవములు ప్రారంభం





*ఎర్రుపాలెం, ఆగస్టు 14, ప్రభాతవార్త :*

తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం క్షేత్రంలో వార్షిక పవిత్రోత్సవములు నేడు ఘనంగా ప్రారంభమైనవి, ప్రాతఃకాలమున సర్వాంగ అభిషేకం నిర్వహించిన పిమ్మట స్వామి,అమ్మవార్లకు పట్టు వస్త్రములను అలంకరించిన తర్వాత భక్తుల దర్శనం కల్పించారు. ఈ సందర్బంగా ఉదయం 9:11నిమిషాలకు స్వామివారి అనుజ్ఞ పొంది యాగశాల యందు పూజాధికములు ప్రారంభించి, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య ప్రాశన, బుత్తికరణం, అఖండజ్యోతి ప్రజ్వలన, మండపారధనల అనంతరం ప్రధాన కలశస్దాపన చేశారు. అగ్ని మధనం, హోమక్రతువు నిర్వహించి పవిత్ర మాలలకు పుష్ప ఆదివాసం, ధాన్య ఆదివాసం, శయ్యాధివాసం నిర్వహించిన అనంతరం మహానివేదన, నీరాజన మంత్రపుష్పములు జరుపుటతో నేటి కార్యక్రమంలు ముగిసినవి. ఈ కార్యక్రమ నిర్వహణలో ఈవో జగన్‌మోహన్‌రావు, వ్యవస్థాపక దర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ప్రధాన అర్చక శ్రీనివాసశర్మ, అర్చకులు, వేదపారాయణదారులతో పాటు వార్షిక పవిత్రోత్సవములకు సహకరించు కొండపల్లి వాస్తవ్యులు బృందావనం వెంకట సుబ్బారావు, సిబ్బంది, కృష్ణ ప్రసాద్, సోమయ్య, వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

# 15 ఏళ్ళుగా నిర్లక్ష్యం

## మహానేతలకు వీడని 'వస్త్ర'బంధనం

## ఇది గౌరవమా? అవమానమా?

## తక్షణమే ఆవిష్కరించి గౌరవించాలంటున్నప్రజలు

**ఒకరు దేశానికి ప్రధానికిగా ఈదేశభవిష్యత్‌కు సంస్కరణలతో బాటలు వేసిన మహానాయకుడు పివి నర్సింహారావు...మరొకరు ఈదేశానికే స్వాతంత్ర్యపు ఫలాలు దక్కాలని అటు బ్రిటీష్ వారికి, అటుతరువాత నైజాంకు వ్యతిరేకంగా పోరుసల్పిన ధీశాలి బొమ్మకంటి సత్యనారాయణ... వీరికి సముచిత గౌరవం, భావిభారతావనికి వీరి సేవలను స్మరించుకోవాలన్న తలంపుతో పుష్కరకాలం క్రితం పట్టణంలో వీరి విగ్రహాలను ఏర్పాటుచేసినా పరిస్థితులు ఆవిష్కరణకు అవకాశం లేకుండా చేసాయి. దేశం యావత్తూ పివి శతజయంతిని జరుపుకున్న సమయంలో స్వయాన జిల్లా కలెక్టర్‌కు విన్నవించినా స్పందన కనిపించలేదు. ప్రస్తుతం దేశ స్వాతంత్ర్య వజ్రోత్సవాలు జరుపుకుంటూ జాతిగౌరవాన్ని దేశభక్తిని చాటాలంటూ రోజువారి కార్యక్రమాలు చేస్తున్న క్రమంలో స్వాంతంత్ర్య ఉద్యమంలో, నిజాం వ్యతిరేకపోరులో కీలకభూమిక పోషించిన మధిర కేంద్రంలో ఈమహానేతలను కనీసం అధికారులు కన్నెత్తిచూడలేదు....యోధుల పోరు,నేతల పాలనాదక్షతతో ఫలాలను అనుభవిస్తున్నా వారికి ఇలా ఇస్తున్న(అ) గౌరవంపై విమర్శలు వెలువెత్తుతున్నాయి.**

మధిర,ఆగస్టు14 ప్రభాతవార్త

దేశానికి సేవచేసిన మహానుభావులను ప్రజానేతలను భావితరాలకు స్ఫూర్తిగా గుర్తుండి పోయేలా గ్రామాల నడిబొడ్డున, ప్రధాన మార్గాల



బొమ్మకంటి సత్యనారాయణ విగ్రహం

సముదాయాల ప్రాంతాలలో ఏర్పాటుచేయడం పరిపాటి. ఇలాంటి కార్యక్రమా లకు రూపకల్పన చేయడమే ఓ ప్రహసనం. అలాంటి మహానుభావుల విగ్రహాలను ఆవిష్కరించుకుని ప్రతిఏడాది వారిని స్మరించుకుంటూ జయంతి, వర్ధంతిలను చేయడం దేశ ఔన్నత్యపు సహజసాంప్రదాయం. వెనుకబడిన దేశంగా ప్రపంచదేశాలు చిన్నచూపు చూస్తున్న తరుణంలో దేశానికి ప్రధానిగా బాద్యతలు చేపట్టి ఆర్థిక సంస్కరణల పితామహునిగా రాజనీతిజ్ఞుడిగా స్థితప్రజ్ఞుడిగా పేరొందిన మాజీ ప్రధాని పివినర్సింహారావు పేరు దేశచరిత్రలో అజరామరం. ఆయన మచ్చలేని ప్రజ ానాయకుడిగా దేశప్రజలకే కాదు యావత్‌ప్రపం చానికి గుర్తొచ్చే బహుబాషాకోవిదుడు. ఆయనతో పాటు మధిర ప్రాంతానికి చెందిన సమర యోధుడు, నైజాంను ఎదురొడ్డి నిలిచి రజాకార్ల ఆగడాలను తిప్పికొట్టిన మహానాయకుడు బొమ్మకంటిసత్యనారాయణల ఇలాంటి నేతలను స్ఫూర్తిగా భావితరాలకు గుర్తుండిపోయేలా చేయాలన్న తలంపుతో వారి నిలువెత్తు చిత్తరువు(విగ్రహా)లను పట్టణంలో 2008లో నాటి కాంగ్రెస్‌పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసారు. మధిరలో ప్రస్తుత ఆర్వోబితో పాటు పలు అభివృద్ధికార్య క్రమాలను ప్రారంభిం



పివి నర్సింహారావు విగ్రహం

చేందుకు మధిరకు రానున్న నాటి ఉమ్మడిరాష్ట్ర సిఎం డా. వైఎస్‌రాజశేఖర్‌రెడ్డిని కోరడం. అనివార్యపరిస్థితుల నేపధ్యంలో వైఎస్ ఈ విగ్రహాల ఆవిష్కరణలో పాల్గొనకపోవడంతో నాడు వేసిన వస్త్రపుముసుగు 15ఏళ్ళుగా నేటికీ తొలగించకపోవడం గమనార్హం. మారిన రాజకీయపరిస్థితులు ప్రభుత్వాల ఏర్పాటు తదితర అంశాల నేపధ్యంలో విగ్రహాల్ని ఏర్పాటుచేసినవారు ఆవిష్కరణకు ముందుకు రాకపోవడం కొనసాగుతోంది. అయితే దేశాధి నేతలు, ప్రధానులు, మహానుభావులు, చరిత్ర పురుషుల వంటి వారి విగ్రహాల ఏర్పాటుకు సంబందించి వాటి పర్యవేక్షణకు సంబందించి ఉన్న నిబంధనల మేరకు వాటిని(వారిని) గౌరవించాల్సిన బాద్యత ప్రభుత్వం యంత్రాంగంపై ఉంటుందనేది సుస్పష్టం. ఈక్రమంలోనే పివి నర్సింహారావు, బొమ్మకంటి సత్యనారాయణ, సర్ధార్‌జమలాపురం కేశవరావు లాంటి మహానేతలను ఒక జాతీయ రాజకీయపార్టీకి చెందిన వారిగా పరిగణిం చకుండా తెలంగాణప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న దేశస్వాతంత్రోత్స వాలకు విలువను కల్పించి ఇప్పటికైనా ఆమహానేతలకు గౌరవాన్ని కల్పించేలా విగ్రహాల ఆవిష్కరణకు అధికారికంగా చర్యలు చేపట్టాలని స్వాతంత్ర్య సమరయోధులు, మేధావులు, రాజకీయ నాయకులు, ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



# చివరి మజిలికి సవాలక్ష కష్టాలు

## -దాహన సంస్కారాల కోసం గ్రామస్తుల పడరాని పాట్లు

## -రహదారి అస్తవ్యస్తంగా ఉండడంతో దహన సంస్కారాలకు పడరాని పాట్లు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మానవుని చివరి మజిలి అయిన ప్రశాంతంగా సాగాలని ప్రతి మానవుడు కోరుకుంటుంటాడు. కానీ ఆ గ్రామంలో ఎవరైనా ప్రాణాలు విడిస్తే వారి దహన సంస్కారాలు కోసం సరైన మార్గం లేక ఆ గ్రామస్తులు అష్టకష్టాలు పడుతున్న వైనం పలువురిని బాధించింది. వివరాలలోకి వెళితే దుమ్ముగూడెం మండలంలోని నడికుడి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న నందులచెలక గ్రామంలో దహన సంస్కారాలు నిర్వహించేందుకు ఆ గ్రామస్తులు పడరాని పాట్లు పడుతున్నారు. నందులచెలక గ్రామానికి చెందిన సోయం రామమ్మ (63) అనారోగ్యంతో మృతిచెందింది. ఆమె దహన సంస్కారాలు చేయుటకు కుటుంబసభ్యులు, గ్రామస్తులు కలిసి సుమారు కిలోమీటర్‌న్నర దూరంలో ఉన్న స్మశాన వాటికకు తీసుకెళ్ళేందుకు అష్టకష్టాలు పడాల్సి వచ్చింది. గ్రామ నుంచి స్మశాన వాటికకు వెళ్ళే రహదారి పూర్తిగా బురదమయం కావడంతో మోకాళ్ళలోతు బురదలో సోయం రామమ్మ మృతదేహాన్ని మంచంపై ఉంచి దహన సంస్కారాల కోసం తీసుకువెళ్ళారు. ఆ రహదారిలో నడవలేక అష్టకష్టాలు పడుతూ స్మశాన వాటికకు వెళ్ళాల్సి వచ్చిందని గ్రామస్తులు ఎంతో బాధాకరమైన హృదయంతో తమ గోడును వెలబుచ్చారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా రహదారిని నిర్మించలేదని, ప్రశాంతంగా కాటికి తీసుకుని వెళ్ళే దారిలేక తీవ్ర మనోవేదనను అనుభవిస్తున్నామని గ్రామస్తులంతా వాపోతున్నారు. ఎన్ని తరాలు మారినా ఏజెన్సీలోని ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందుల పాలు అవుతున్నారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి నందులచెలక గ్రామం నుంచి స్మశాన వాటికకు వెళ్ళే రహదారిని నిర్మించాలని వారు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అలనాటి స్వాతంత్ర్య పోరాటానికి అడ్డా .. దుమ్ముగూడెం గడ్డ



## -దేశ స్వాతంత్ర్య పోరాటంలో చురుగ్గా పాల్గొన్న దుమ్ముగూడెం అలనాటి నాయకులు

## -దుమ్ముగూడెంలో నేటికి స్ఫూర్తిగా నిలుస్తున్న ఆనాటి స్వాతంత్ర్య నాయకుల పోరాట విగ్రహాలు

## -భద్రాచలం ఏజెన్సీలోనే రాజకీయ చైతన్యవంతమైన గ్రామం దుమ్ముగూడెం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::

భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో భద్రాచలం ఏరియాలోనే ఆనాడు పోరాటాల అడ్డాగా దుమ్ముగూడెం గ్రామం నిలిచింది అనడానికి సందేహం లేదు. ఎందరో దుమ్ముగూడెం గ్రామ నాయకులు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని జైలు జీవితం అనుభవించిన సంఘటనలు ఉన్నాయి. తాము పోరాటంలో పాల్గొనడమే కాకుండా ఈ ప్రాంతానికి ప్రజలను చైతన్యవంతం పరచడంలో దుమ్ముగూడెం నాయకులు ముందు వరుసలో నిలుస్తారు. ఆనాటి బ్రిటిష్ పరిపాలనలో దుమ్ముగూడెం గ్రామం బ్రిటిష్ పాలకులకు ఈ ఏరియాలో దుమ్ముగూడెం కేంద్ర బిందువుగా ఉంది. బ్రిటిష్ కాలంలో సర్‌ఆర్ధార్‌కాటన్ ఆధ్వర్యంలో

గోదావరి నదిపై దుమ్ముగూడెం వద్ద ఆనకట్టను నిర్మించేందుకు కూలీ పనుల నిమిత్తం ఈ ప్రాంతానికి వచ్చిన ప్రజలు దుమ్ముగూడెం గ్రామాన్ని ఏర్పరుచుకుని ఇక్కడే స్థిరపడ్డారు. బ్రిటిష్ వారి హయాంలో కెయిన్‌పేట కేంద్రంగా తమ పరిపాలన సాగిస్తుండేవారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో భారతదేశ జాతీయ నాయకులు అయిన మహాత్మ గాంధీ, జవహర్‌లాల్‌నెగ్రహూ, సుభాష్‌చంద్రబోస్ తదితర నాయకులను స్ఫూర్తిగా తీసుకుని దుమ్ముగూడెం గ్రామంలోని అలనాటి పెద్దలు బ్రిటిష్ వారిని ఎదిరించి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. ఈ సమయంలో బ్రిటిష్‌వారు పెట్టే చిత్రహింసలకు, లాఠీ దెబ్బలను బరించుకుని ఉద్యమాన్ని ముందుకు నడిపారు. కొందరు నాయకులు మహాత్మగాంధీతో పాటు జైలు జీవితాన్ని కూడా నడిపినట్లు పూర్వీకులు చెపుతుంటారు. దుమ్ముగూడెం గ్రామంలో నేటికి ఆనాడు స్వతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న జాతీయ నాయకుల విగ్రహాలు స్ఫూర్తిగా నిలుస్తున్నాయి.





మహాత్మగాంధీ, పండిట్ జవహర్‌లాల్‌నెహ్రూ, సుభాష్‌చంద్రబోస్, విగ్రహాలను దుమ్ముగూడెం గ్రామంలోని ప్రధాన కూడలిలో ఆనాటి పెద్దలు నిర్మించారు. అటువంటి విగ్రహాలు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో లేవు అనడంలో అతిశయోక్తి కాదు. భద్రాచలం ప్రాంతానికి స్వాతంత్ర్య ఉద్యమం స్ఫూర్తికాకుండా రాజకీయ చైతన్యవంతం తీసుకువచ్చిన గ్రామం దుమ్ముగూడెం. భారతదేశ స్వాతంత్ర్యం అనంతరం ఏర్పడిన ప్రభుత్వ ముఖ్యమంత్రులతో దుమ్ముగూడెంలోని నాయకులకు సత్సంబంధాలు ఉండేవి. ఆనాడు దుమ్ముగూడెం గ్రామం పెద్ద వ్యాపార కూడలిగా ఉండేది. ఎంతో చైతన్యవంతమైన దుమ్ముగూడెం గ్రామంలో ఆనాడు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న మహానాయకులు ఎంతోమంది నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తారు. దుమ్ముగూడెం మండలానికి చెందిన సుంకరరామ్మూర్తి, సుంకర వెంకటేశ్వరరావు మాస్టార్, బైరెడ్డి పాపారావు, బైరెడ్డి ముసలి నాయకుడు, కర్రి శివయ్యాపాత్రుడు బ్రిటిష్ పరిపాలకులను ఎదురొడ్డి పోరాడానికి దుమ్ముగూడెం పెద్దలు నేటి తరానికి చెపుతుండేవారు. వారి స్ఫూర్తితోనే రెండవ తరం అయిన గ్రామపెద్దలు మీసాల ముకుందరావు, సీరపు సీతయ్యారెడ్డి, మజ్జి శ్రీరాములు, కరెళ్ల సుందర్‌రావు, దల్లి అప్పాలరావురెడ్డి ఇలా అనేకమంది నాయకులు రాజకీయ చైతన్యవంతం తీసుకువచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి తమ వంతు సహకారాలను అందించారు. నేడు 78వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న వేళ నేటి తరానికి దుమ్ముగూడెం గ్రామం ఒక ఆదర్శంగా నిలుస్తుంది.

# న్యాయసేవలను వినియోగించుకోండి

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్



**ఖమ్మంలీగల్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** విద్యార్థులు విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంచుకుని అవసరమైనప్పుడు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయాన్ని వినియోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ పిలుపునిచ్చారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న న్యాయమూర్తి మాట్లాడుతూ అభివృద్ధికి యువతే మూలం అని అన్నారు. తల్లిదండ్రులు వ్యవసాయం లేదా కూలిపన్లో చేస్తూ సుదీర్ఘ ప్రాంతాల నుంచి చదువు నిమిత్తం కళాశాలకు పంపించినప్పుడు చదువుపైనే దృష్టి పెట్టి త్రికరణ శుద్ధిగా కష్టపడాలని ఆయన అన్నారు. కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులకు పిల్లలు ఇచ్చే బహుమానం విద్యా మంచిగా నేర్చుకోవడమే అన్నారు. కౌమర దశలో ఉన్న బాలలు వారి ఆలోచనలను నడవడికను మంచివైపు సారించి ఉజ్వల భవిష్యత్తును సాధించాలన్నారు. విద్యార్థినిలకు కానీ, వారి తల్లిదండ్రులకు కానీ లేదా చుట్టు ప్రక్కల వారికి కానీ ఎవరికైనా న్యాయపరమైన సమస్య ఉన్నట్లయితే సెక్రటరీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఖమ్మంనకు ఉత్తరం రాసి పరిష్కారం పొందవచ్చునని ఆయన తెలిపారు. న్యాయ సేవా సంస్థ ద్వారా ప్రచురితమైన పుస్తకాలను కళాశాలకు బహుకరించిన న్యాయమూర్తి మార్కుల కోసం కాకుండా మంచి జీవితంకోసం వీటిని చదవవలసిందిగా విద్యార్థులను కోరారు. న్యాయసేవా సంస్థ కార్యదర్శి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జ్ కె.వి.చంద్రశేఖరరావు మాట్లాడుతూ వివిధ వర్గాల వారికి ఉచిత న్యాయ సహాయం అందించటంతో పాటు ప్రజల అభ్యున్నతికి న్యాయ విజ్ఞాన సదస్సులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. న్యాయసేవా సంస్థ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మామిడి హనుమంతరావు వివిధ చట్టాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కె.రవిబాబు, కళాశాల ప్రిన్సిపల్ బి.అరుణ్‌కుమార్, న్యాయవాది సన్నే ఉదయ ప్రతాప్, కాళ్ళ ఫౌండేషన్ బాధ్యులు కాళ్ళ పాపారావు, శ్రీనివాసరావు, మేళ్ల చెరువు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథలో కళాశాలకు మంజూరైన నీటి శుద్ధి యంత్రం, మిషన్ భగీరథ పంపులను ప్రారంభించారు. అనంతరం న్యాయమూర్తి న్యాయసేవా సంస్థ ముద్రించిన పుస్తకాలను కళాశాలకు బహుకరించారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్లూరు, ఖమ్మం రూరల్



## శ్రీరక్ష హాస్పిటల్ వెల్నెస్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం, ఆగస్టు 14, ప్రభాతవార్త:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే మొట్టమొదటి సారిగా అతి పెద్ద రిహాబిలిటేషన్ వెల్నెస్ సెంటర్‌ను రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్‌లో మాత్రమే లభ్యంఅయ్యే ఇటువంటి అరుదైన వైద్య సేవలను ఖమ్మం జిల్లా ప్రజలకు అందిస్తున్న ప్రముఖ వైద్యులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లుకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఖమ్మం జిల్లా పరిసర ప్రాంతాల్లో ఈ రకమైన వైద్య సేవలు కావాల్సి న వాళ్లు చాలా మంది ఉన్నారని, అలాంటి వారు ఇప్పుడు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా ఖమ్మంలోనే ఆహ్లాదకరమైన ఇంటి వాతావరణంలోనే అరుదైన వైద్య సేవలు పొందవచ్చు అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు గోంగూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ (రిహాబ్ బుద్ధ)లో ఫిజియోథెరపీ, హాస్పిస్, పెయిన్, మేనేజ్మెంట్, న్యూట్రిషన్, వెల్నెస్, శ్వాసకోశ, లివర్, కిడ్నీ, గుండె, క్యాన్సర్ తదితర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నటువంటి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు కమర్తపు మురళి, ఐఎంఏ ప్రెసిడెంట్ కంభంపాటి నారాయణరావు, ప్రముఖ న్యాయవాది బిచ్చల తిరుమలరావు, మోత్కూరి నారాయణరావు, వైద్యులు వై.రవీంద్రనాథ్, బోడెపూడి అజయ్, కిషోర్‌బాబు, కూరపాటి ప్రదీప్, పెద్దిరెడ్డి సుదీంద్రరెడ్డి, శ్రీ రక్షాహాస్పిటల్ వైద్యులు, సతీష్ నారాయణచౌదరి, షేక్ ఏడుకొండలు, మానస, గార్లపాటి వెంకటేష్, బి.తేజ్‌కుమార్, విమల అంబటి, కాశీ విశ్వనాథ్, సత్యజిత్ తదితరులు పాల్గొన్నారు.



## త్రివేణిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 14, ప్రభాతవార్త:**



ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో బుధవారం ముందస్తు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ప్రీ ప్రైమరీ, ప్రైమరీ విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలో భాగంగా వివిధ జాతీయ నాయకుల వేషధారణలో పాఠశాలకు వచ్చి ప్రదర్శన నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, విద్యార్థినీ, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి దేశభక్తి యువతలైన పౌరులుగా ఎదగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, కృష్ణవేణి, త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీ కృష్ణ, వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, శ్రీదేవి, క్యాంపస్ ఇంచార్జి చార్లెస్ సందీప్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిసి నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ

**ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 14, ప్రభాతవార్త:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నుంచి బిసి నిరుద్యోగ యువత నుండి స్కిల్ డెవలప్‌మెట్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం పలుకుతున్నట్లు జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బిసి విద్యావంతులైన నిరుద్యోగ యువతకు సెప్టెంబర్ 1నుంచి నవంబర్ 30 వరకు 90రోజులు నాన్ రెసిడెన్షియల్ ఫ్రీ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను ఎల్‌జి హోప్ టెక్నికల్ స్కిల్ అకాడమీ, కుషాయిగూడ హైద్రాబాద్‌లో 100 మంది అభ్యర్థులకు హైద్రాబాద్ నందు శిక్షణ ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. శిక్షణ కార్యక్రమం పూర్తయిన తర్వాత ఎల్‌జి హోప్ టెక్నికల్ స్కిల్ అకాడమీ ద్వారా ప్లేస్మెంట్లు కూడా అందించబడతాయన్నారు. ఈ శిక్షణ కాలంలో ఒక్కో అభ్యర్థికి నెలకు రూ.4000 చొప్పున 3నెలల పాటు స్టైపండ్‌ను ఈ సంస్థ మంజూరు చేస్తుందన్నారు. 18 నుంచి 25 సంవత్సరాల మధ్య వయసున్న వారు ఎస్ఎస్‌సి ఇంటర్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ శిక్షణకు అర్హులన్నారు. ఈనెల 09 నుండి 24 వరకు ఆన్‌లైన్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.టిజి బిసి స్టడి సర్కిల్.సిజిజి.గౌట్.ఇన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షికాదాయం 5లక్షల లోపు ఉండాలని, ఎస్ఎస్‌సి మార్కుల మెరిట్ ఆధారంగా ఎంపిక ఉంటుందని బిసి స్టడి సర్కిల్ డైరెక్టర్ జి.శ్రీలత తెలిపారు. మరిన్ని వివరాలకు 08742 227427, 9573859598 నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

## ముసాయిదా బిల్లు రాజ్యాంగ విరుద్ధం

### మైనార్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పదవికి నబి రాజీనామా

### విలేకరుల సమావేశంలో షేక్ నబి



**ఖమ్మం, ఆగస్టు14, ప్రభాతవార్త:** వక్ఫ్‌భూముల వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ముసాయిదా బిల్లు రాజ్యాంగ విరుద్ధమని అందుకే మైనార్టీ మోర్చా నాయకుడిగా జీర్ణించుకోలేక మైనార్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తున్నట్లు షేక్ నబి ప్రకటించారు. ఖ మ్మంప్రెస్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నబి మాట్లాడుతూ వక్ఫ్‌భూముల ము సాయిదా బిల్లు ముస్లింలకు రాజ్యాంగానిక విరుద్ధమని అన్నారు. బిజేపి కావాలనే కార్పొరేట్ సంస్థల వ్యక్తులకు వక్ఫ్‌భూములను కట్టబెట్టేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. జిల్లా స్థాయి బిజేపి నాయకుల వ్యవహార శైలి సక్రమంగా లేదని ఆయన ఆరోపించారు. తన రాజీనామా లేఖను జిల్లా పార్టీ అధ్యక్షులకు పంపించినట్లు ఆయన తెలిపారు.

## న్యూవిజన్‌లో బోనాల సందడి

**ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 14, ప్రభాతవార్త:**



పోతురాజుల ఆటలతో పులివేశగాల్ల నృత్యాలతో శివసత్తుల పూనకాలతో అంగరంగ వైభవంగా సాగేటటువంటి బోనాల పండుగను ఈ బుధవారం నగరంలోని న్యూ విజన్ పాఠశాలలో ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎండి అబాద్ అలీ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పండుగ అయినటువంటి బోనాలు ఆవశ్యకతను విద్యార్థులకు తెలపడానికి ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని పాఠశాల అకడమిక్ డైరెక్టర్ సిహెచ్ కార్తీక్ తెలిపారు. అమ్మవారి వేషంలో కొందరు చిన్నారులు అలరించారు. పులివేశం, పోతురాజు, శివస్తుల సమూహం తోడు రాగా బోనాలు ధరించిన చిన్నారులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. పాఠశాల ప్రాంగణం అంత డప్పు శబ్దాలతో మారుమ్రోగింది. తదనంతరం అమ్మవారిని స్తుతిస్తూ చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల అకడమిక్ డైరెక్టర్ సిహెచ్ కార్తిక్, పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి అబాద్ అలీ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




## రెయిన్‌కోట్లు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 14 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ–2 వాషింగ్‌ప్లాంటులో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు బుధవారం మెయిటెనెన్స్ సెక్షన్ఇన్‌చార్జి మనోహర్ రెయిన్‌కోట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ బి.కృష్ణకుమార్, గూగులోత్ కస్మా, నాగేశ్వరరావు, ప్రసాద్, తిరుపతి, రాజు, మహర్షి, దేవేందర్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## మడ్‌క్లీనింగ్ టెండర్ కొనసాగింపుకు చర్యలు తీసుకోవాలి

**-మణుగూరు ఏరియా ఇంజనీరుకు ఐఎఫ్‌టీయూ వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 14 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీలో మడ్‌క్లీనింగ్ కాంట్రాక్టు కార్మికుల టెండర్ కొనసాగింపుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాసర్‌పాషా, ఆంగోత్ మంగీలాల్, మాలోత్ రవి, వట్టం నరేష్, కాంతారావు, వరప్రసాద్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మరణంలోనూ వీడని భార్యాభర్తల బంధం

**- పొలంలో గుండెపోటుతో భర్త మృతి**

**- భర్త మరణవార్తతో భార్య కూడా గుండెపోటుతో మృతి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 14 :*



మూడు ముళ్ల బంధంతో ఒక్కటైన ఆధంవతంలం మరణం లో నూ ఒకరినొ కరు వీడలేదు. భర్త కన్నువమానిన క్షణాల్లోనే భార్య కూడా విగతజీవిగా మారిన ఘటన బుధవారం మణుగూరులో చోటుచేసుకుంది. మణుగూరు పట్టణంలోని బాలాజీనగర్ గ్రామానికి చెందిన కొమ్ము సోమయ్య(70) బుధవారం వ్యవసాయ పొలంలో గుండెపోటు రావడంతో ఒక్కసారిగా కుప్పకూలి అక్కడికక్కడే మృతిచెందారు. తన భర్త మరణవార్త విన్న భార్య శంకరమ్మ(65) కూడా గుండెపోటు రావడంతో మృతిచెందింది. భర్తతో పాటు భార్య కూడా మరణించిన హృదయవిదారక సంఘటనతో బాలాజీనగర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వీరి మృతదేహాల వద్ద కుటుంబసభ్యులు విలపిస్తున్న తీరుతో అందరూ కన్నీటిపర్యంతమయ్యారు. ఈ విషయం తెలిసిన వెంటనే పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మృతదేహాలను సందర్శించి నివాళులర్పిచి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు.

# ఇదెక్కడి న్యాయం

**- ఇక్కడ నీళ్లు ఇవ్వకుండా పక్కజిల్లాకు తీసుకెళుతున్నారు**

**- పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 14 :*



ఇక్కడ నీళ్లు ఇవ్వకుండా పక్కజిల్లాకు గోదావరి నీళ్లు తీసుకెళుతున్నారని ఇదెక్కడి న్యాయమని, భద్రాద్రి ఏజెన్సీ జిల్లాకు సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర అన్యాయం చేస్తున్నారని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో భద్రాద్రి జిల్లాకు సీతారామాప్రాజెక్టు నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన ర్యాలీ, ధర్నా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. భద్రాద్రి జిల్లాకు సీతారామాప్రాజెక్టు ద్వారా సాగునీళ్లు ఇస్తామని సీఎం ప్రకటించకపోతే సీఎం పర్యటనను అడ్డుకుంటామని ఆయన అన్నారు. ఈ జిల్లాకు ఇవ్వకుండా పక్కజిల్లాకు నీళ్లు తీసుకెళుతున్నందుకు జిల్లా రైతాంగానికి భేషరతుగా సీఎం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పినపాక నియోజకవర్గానికి సాగునీరందించే మారెళ్లపాడు ప్రాజెక్టు పనులు ఎందుకు నిలుపుదల చేశారో చెప్పాలన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి ఈ నెల 15న నిర్వహించే సీతారామా ప్రాజెక్టు ప్రారంభోత్సవాన్ని అడ్డుకునేందుకు ఛలో పూసుగూడెంకు ఆయన పిలుపునిచ్చారు. ముగ్గురు మంత్రులు ఖమ్మం జిల్లాలో ఉండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను పూర్తిగా విస్మరించారని అన్నారు. ఇప్పటికే ప్రాజెక్టు పనులు 90శాతం వరకు పూర్తైనప్పటికీ ఇక్కడ నీళ్లు ఇవ్వకుండా పక్కజిల్లాకు తీసుకెళుతున్నారని ఆయన అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ రూ.8వేల కోట్లతో పెద్దఎత్తున నిధులు ఖర్చుచేసి ప్రాజెక్టు పనులు పూర్తిచేస్తే ఈ ప్రాంత ప్రజల రైతాంగానికి చుక్క నీరివ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పక్కజిల్లాకు తీసుకెళుతుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం పెండింగ్ పనులు వెంటనే పూర్తిచేసి భద్రాద్రి జిల్లాకు సాగునీరందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా దొడ్డి భద్రయ్య

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 14 :*



మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా దొడ్డి భద్రయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన భద్రయ్యకు అధ్యాపకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు, కళాశాల అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా క్షేత్రంలో ప్రజలకు సేవ చేసే భాగ్యం రావడం అదృష్టం

**- ఎంపీపీ రేగా కాళిక**

**- ఎంపీపీ,జడ్పీటీసీ,లకు సన్మానం చేసిన అధికారులు**

*కరకగూడెం,ప్రభాతవార్త:*

ఎంపీటీసీల పదవీకాలం మగియడంతో బుధవారం మండలంలోని రైతువేదికలో ఎంపీపీ రేగా కాళిక,జడ్పీటీసీ కొమరం కాంతారావు,ఎంపీటీసీ,కో–ఆప్షన్ సభ్యులకు మరియు ఇటీవల స్థానచలనం జరిగిన ముగ్గురు కార్యదర్శులకు కరకగూడెం ఇంచార్జ్ ఎంపీడీవో కుమార్ ఆద్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది,పూలమాలలు,శాలువాతో ఘనంగ సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజా క్షేత్రంలో ప్రజలకు సేవ చేసే అదృష్టం కల్పించటం,గ్రామా అభివృద్ధికి తోడ్పాటు అందించడంలో అధికారుల సహకారం మరువాలేనిది అని ఎంపీపీ రేగా కాళీక,జడ్పీటీసీ కొమరం కాంతారావు అన్నారు.ఐదేండ్ల పదవీ కాలం ఎంతో సంతృప్తి ఇచ్చిందని జీవితకాలం గుర్తుండి పోతుందన్నారు.ప్రజా ప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అవుతందని వారన్నారు.అనంతరం బదిలీ పై వెళుతున్న ముగ్గురు కార్యదర్శును సన్మాన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్యదర్శులు,ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు..



## ఆశ్రమ పాఠశాల తనిఖీ

*కరకగూడెం,ప్రభాతవార్త:*



కరకగూడె మండలంలోని చిరుమళ్ల గిరిజన ఆశ్రమ పాఠశాలను మండల తహాశీల్దార్ నాగప్రసాద్ బుధవారం అకస్మికతనిఖీ నిర్వహించారు.ఇప్పటి వరకు పూర్తయిన పాఠ్యాంశాలను నుంచి విద్యార్థులను ప్రశ్నలు అడిగి సమాదానాలు రాబట్టారు.వారికి అందిస్తున్న భోజన వివరాలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల ఆహారం పరిశీలించారు.మెను సక్రమంగా పాటించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ విషమై ఉన్నతాధికారులు తెలిజేస్తామన్నారు.

## ప్రొఫెసర్ కోదండరామ్‌ను కలిసిన టీజేఎస్ నాయకులు

*అశ్వాపురం,ఆగష్టు14,ప్రభాతవార్త.*



మండలపరిధిలోని అమ్మగారిపల్లి పంచాయతీ కుమ్మరిగూడెం వద్ద గోదావరినదిపై రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సీతారామప్రాజెక్టు ద్వారా ముందుగా పినపాక నియోజకవర్గ రైతులకు సాగునీరు అందించాకే దూరప్రాంతాలకు తరలించేలా చర్యలు చేపట్టాలని కోరుతూ బుధవారం మండల టీజేఎస్ నాయకులు ప్రొఫెసర్ కోదండరామ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.అందులో ప్రధానంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని ప్రతి ఎకరాకు సాగునీరందించాలని కోరారు.వినతిపత్రం అందజేసినవారిలో టీజేఎస్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్‌రెడ్డి మండల అధ్యక్షుడు సురకంటి ప్రభాకర్‌రెడ్డి బూర్గంపాడు మండల అధ్యక్షుడు మూల నాగిరెడ్డి వున్నారు.

## చర్ల మండలంలో ప్రభుత్వ భూములు మొత్తం అన్యాక్రాంతం

*చర్ల ప్రభాతవార్త:*

బుధవారం సుబ్బంపేటలో యాలం నరసింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్తు రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ.. చర్ల మండలంలో దరిద్రపు ధరణి పోర్టల్ పుణ్యమా అని ఆదివాసుల పట్టా భూముల సైతం ప్రభుత్వ భూములు మొత్తం అన్యాక్రాంతం అయ్యాయని, ఈ భూముల విషయంలో రెవెన్యూ అధికారులకు ఎలాంటి పట్టింపు లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కనికి ముత్తయ్య, కోరం సాంభవివరావు, కనీతి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా వర్క్‌బుక్స్ పంపిణీ

నడిగూడెం,ఆగష్టు14, (ప్రభాతవార్త :



సర్వేజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరికి ఫార్మెటివ్ అసైన్మెంట్ రికార్డు వర్క్‌బుక్స్‌ను ఉచితంగా బుధవారం అందజేశారు. ఫౌండేషన్ చైర్మన్ బండారు కవితా అమ రేందర్ రెడ్డి పుస్తకాలను విద్యార్థులకు అందించి మాట్లాడారు. ప్రపంచాన్ని విలువలతో కూడిన ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించ డంలోభాగంగా విద్య ప్రధాన ఆయుధంగా ఉపయోగపడుతుందని అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని సాధించేందుకు కృషి చేయా లని అన్నారు. తమ వంతు సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్య క్రమంలో సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్స్ టీచర్‌ల సమస్యలు పరిష్కరించాలి

నడిగూడెం,ఆగష్టు14, (ప్రభాతవార్త :



తెలంగాణ మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ పిలుపు మేరకు మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్‌లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో బుధవారం ఉపాధ్యాయులు నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పులిపాటి క్రాంతికుమార్ మాట్లా డుతూ ... తెలంగాణ రాష్ట్రంలో మోడల్‌స్కూల్స్ ఉపాధ్యాయులు మిన హాయిస్తే అన్ని యాజమాన్యాలలోని ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టారని అన్నారు. 11 యేండ్లుగా బదిలీలు చేయకపోవడంతో ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం శ్రద్ధ వహించి బదిలీలు పూర్తి గావించాలని అన్నారు. 0,10 పద్ధతి ద్వారా వేతనాలను చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ షరీఫ్, ఉపాధ్యాయులు సుభాషిని, వీరబాబు, శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, లింగరాజు, లింగయ్య, సంపత్‌కుమార్, జ్యోతి, బాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## సీఆర్‌పీఎఫ్ సిబ్బంది ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

చర్ల ప్రభాతవార్త:



బుధవారం ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రంలోని నక్సల్ ప్రభావిత ప్రాంతమైన జిల్లా సుక్మా, పీఎస్ కొంటలో ఆజాదీకి అమృత్ మహోత్సవ్, హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ఏకలవ్య పబ్లిక్ స్కూల్ కొంట విద్యార్థులు, అధికారులు, సబార్డినేట్ ఆఫ్ రేంజ్ సీఆర్‌పిఎఫ్ కొంటా, 217 బీఎన్, సీఆర్‌పీఎఫ్ యొక్క అధికారులు, జవాన్లు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ర్యాలీని కూడా నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా గ్రామస్తులు, పిల్లలకు తిరంగ జెండాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూరజ్ పాల్ వర్మ, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(ఆపరేషన్స్) రేంజ్ కొంటా, సీఆర్‌పిఎఫ్, విజయ్ శంకర్ కమాండెంట్ - 217 బీఎన్ సీఆర్పీఎఫ్ స్వాతంత్ర్యం, దేశభక్తి యొక్క ప్రాముఖ్యత గురించి జవాన్లు, విద్యార్థులు, గ్రామస్తులకు వివరించారు.

## స్వాతంత్ర్య దినోత్సవ నిర్వహణకు ఏర్పాట్లు

నడిగూడెం,ఆగష్టు14, (ప్రభాతవార్త :

మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో నేడు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాలను ఎగురవేసేందుకు అధికారులు ఏర్పాట్లను సిద్ధం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను వివరించనున్నారు. ఎంతోమంది త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా విద్యాసంస్థల్లో విద్యార్థులకు పలు రకాల క్రీడలను నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేయనున్నారు.అంగరంగ వైభవంగా వేడుకలను నిర్వహించేందుకు ప్రభుత్వ కార్యాలయాలను ముస్తాబు చేశారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి ఆగష్టు 14 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంతిమయాత్రలో పాల్గొన్న బండ్రు శోభారాణి

రాజాపేట ప్రభాతవార్త:





రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన బల్ల దేవదాస్ మృతి చెందగా బుధవారం సాయంత్రం మృతదేహానికి తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కుర్రారం అంగన్వాడీ సెంటర్‌లో ఆటల పోటీలు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం కుర్రారం అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పిల్లలు వారి తల్లులు ఆటల పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరుగు పందెం, మ్యూజికల్ చైర్, కప్పగంతులు లాంటి ఆటలను అంగన్వాడీ కేంద్రం టీచర్ స్వప్న నిర్వహించారు. పండుగ వాతావరణంలో పోటీలు జరిగాయి.



## మృతుడు బర్ల ముత్తేష్ కుటుంబానికి రూ.25వేల నిత్యావసరాలు వితరణ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణానికి ఆటో డ్రైవర్ బర్ల ముత్తేష్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో ఆయన దశదినకర్మల నిమిత్తం శ్రీకనకదుర్గమ్మ ఆటో యూనియన్ తరపున యూనియన్ అధ్యక్షుడు శివ ఆధ్వర్యంలో రూ.25వేల విలువ గల నిత్యావసర వస్తువులను ముత్తేష్ కుటుంబానికి అందజేసి ఆపన్నహస్తం అందించారు. కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులకు కన్నీటిపర్యంతమై ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా సఫాయి కాక సఫాయి దీది

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్, అశ్వాపురం, దుమ్ముగూడెం మండలాలలో 8 గ్రామపంచాయతీలలో కార్యదర్శుల ఆధ్వర్యంలో పాఠశాలలో 300 మంది విద్యార్థులతో పారిశుద్ధ్య కార్మికులకు సఫాయి కాక సఫాయి దీదీ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులతో పారిశుద్ధ్య కార్మికులకు రక్షాబంధన్, రాఖీలు కట్టించి మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో ఐటిసి ఎమ్మెస్‌కే వాష్ ప్రోగ్రాం సీసీ రాజకుమార్, పాఠశాల హెచ్ఎంలు, కార్యదర్శులు, పంచాయతీ పరిశుద్ధ్య కార్మికులు, ఎమ్మెస్‌కే వాష్ ప్రోగ్రాం సిబ్బంది రాజకుమార్, ప్రసాద్, సునీల్ సందీప్, వెంకట్, వెంకట్రావు, ముత్యాలరావు, వెంకటేశ్వర్‌రావు, ప్రమోదు, సాంబ, అపర్ణ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చర్ల మండలంలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలి

**-మెడికల్ సిబ్బందిని పెంచాలి**

**-పివైఎల్ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకి వినతి పత్రం**

చర్ల ప్రభాతవార్త:



చర్ల మండలంలో ప్రజలు గత కొంతకాలంగా కురిసిన భారీ వర్షాల మూలంగా పంచాయతీ సెక్రటరీలు సరిగా లేక స్వచ్ఛతనం లేక బ్లీచింగ్ పౌడర్ చల్లకపోగా పూర్తిగా ఏజెన్సీ చర్ల మండలమైన గ్రామాలలో ప్రజలు విష జ్వరాలతో తీవ్రమైన నొప్పులతో ప్రజలు మంచాన పడి ఉన్నారని, కదలేని పరిస్థితిలోని, వారికి తక్షణమే వైద్య సౌకర్యం కలిపంచాలని, గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని పివైఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు ముసలి సతీష్ అన్నారు. పివైఎల్ తరుపున చర్ల తహసిల్దార్ శ్రీనివాస్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ మండల నాయకుడు కారం సురేష్, పిడిఎస్యు మండల నాయకుడు ఇరుప రాజేష్, శ్యాంసుందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేట ప్రజలకు కరెంట్ కష్టాలు

**ఎప్పుడు వస్తుందో... ఎప్పుడు పోతుందో...?**

**ఇబ్బందులు పడుతున్న ప్రజానీకం**

**నిర్లక్ష్యం వహిస్తున్న విద్యుత్ శాఖ**

*దమ్మపేట, ఆగస్టు 14, ప్రభాతవార్త:*
దమ్మపేట మండల ప్రజలకు కరెంట్ కష్టాలు నానాటికి పెరిగిపోతున్నాయి. ఎప్పుడు వస్తుందో తెలియక ఎప్పుడు పోతుందో తెలియక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. విద్యుత్ సరఫరాలో జరుగుతున్న అంతరాయాలపై సంబంధిత విదు యృత్ శాఖ అధికారులకు అడుగుతున్నప్పటికి వారు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నట్లు పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రం దమ్మపేటతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో తరచూ విద్యుత్ అంతరాయాలతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కాలంలో ఎప్పుడు పడితే అప్పుడు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తుండటంతో నానా అవస్తలు పడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అంతే కాకుండా సరైన సమాచారం కూడా ఇవ్వకుండా విద్యుత్ సరఫరాను గ్రామాల్లో నిలిపివేస్తున్నారు. దీంతో వ్యాపారులు, రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో రాత్రి సమయాల్లో కారుచీకట్లు కమ్ముకుంటున్నాయి. ఒక పక్క వర్షాలు పడుతున్న నేపధ్యంలో తీవ్రమైన విద్యుత్ కోతలతో కరెంట్ పోయిన సమయంలో నరక యాతన పడాల్సి వస్తుందని, విష పురుగులతో భయపడాల్సి వస్తుందని పలువురు తమ ఆవేదనను వెలిబుచ్చుతున్నారు. అంతే కాకుండా వ్యవసాయానికి సంబంధించి కూడా సరైన సమయంలో కరెంట్ లేక పోవడంతో పంటలకు నీరు అందించేందుకు పడిగాపులు కాయల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటికి తోడు విద్యుత్ హెచ్చు తగ్గులు కారణంగా గృహోపకరణాలు కాలిపోతున్నాయనే ఆరోపణలు కూడా ఇటీవల కాలంలో బాగా వినిపిస్తున్నాయి. విద్యుత్ అంతరాయంలో నెలకొన్న సమస్యలపై సంబంధిత శాఖ అధికారులు, సిబ్బందికి ఫోన్‌లో తెలుపుతున్నప్పటికి వాళ్ళు కటువుగా మాట్లాడుతున్నారని పలువురు వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ వెలుగులు అందకుంటే పరిస్తితి అంధకారమయంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. సమస్యపై సత్వరం స్పందించి పరిష్కరించాల్సిన సిబ్బంది వ్యవహరిస్తున్న తీరు సర్వత్రా ఆందోళనకరంగా ఉంది. ఈ సమస్యపై ఎవరిని సంప్రదించాలో తెలియక వినియోగదారులు నెత్తిమీద చేతులు వేసుకునే పరిస్థితి ఏర్పడింది. దమ్మపేట మండలంలో విద్యుత్ కోతలు, సమస్యలపై సంబంధిత యంత్రాంగం ప్రజలకు కచ్చితమైన భరోసా ఇవ్వాల్సిన అవసరం ఉందని పలువురు వక్తలు చెబుతున్నారు. విద్యుత్ అధికారులు ప్రజలు ఇబ్బంది పడకుండా విద్యుత్ సరఫరాను అందజేయాలని కోరుతున్నారు.

## తొలగించిన డివైడర్‌లతో ప్రజల ఇక్కట్లు

## మరమ్మత్తులు చేయాలని మాస్‌లైన్ డిమాండ్



*దమ్మపేట, ఆగస్టు 14 ప్రభాతవార్త:*
మండల కేంద్రం దమ్మపేటలో ఇటీవల కురిసన భారీ వర్షాలకు నీటిని బయటకు మళ్ళించేందుకు ప్రధాన రహదారి మధ్యలో ఉన్న డివైడర్‌లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ నాయకులు పండూరి వీరబాబు పేర్కొన్నారు.



వర్షాలు తగ్గినా డివైడర్‌ను నేటి వరకూ తిరిగి పునరుద్ధరించలేదన్నారు. ఈ క్రమంలో ఆయా ప్రాంతాల్లో గుంతలు పడటంతో వాహన దారులు ప్రమాదాలకు గురౌతున్నారని అన్నారు. అదే విధంగా ప్రధాన రహదారి నుండి అర్బన్ కాలనీకి వెళ్ళే మట్టి రోడ్డు మధ్యలో తీసిన కాలువతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనితీసిన కాలువ వలన ఉపయోగం లేకపోగా ప్రజలు అవస్థలు పడుతున్నారని అన్నారు. ఇక్కడ డ్రైనేజీ కట్టిస్తామని తెలిపిన పంచాయతీ, మండల అధికారులు ఇప్పటివరకూ పట్టించుకున్న పాపాన లేదన్నారు. వీటిని వెంటనే మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు.

## వైరల్ ఫీవర్స్ రాకుండా హోమియో మందులు పంపిణీ

*దమ్మపేట, ఆగస్టు 14 ప్రభాతవార్త:*



వైరల్ ఫీవర్స్ రాకుండా ముందస్తు చర్యలో బాగంగా దమ్మపేట వాసవిక్లబ్ ఆధ్వర్యంలో హోమియో మందులు పంపిణీ చేశారు. బుధవారం స్థానిక వాసవిభవన్‌లో జరిగిన కార్యక్రమంలో పలువురికి ఈ హోమియో మందులను అందజేశారు. వర్షాలు విస్తారంగా పడుతున్న క్రమంలో జ్వరాల బారిన పడకుండా ఉండేందుకు ఈ హోమియో మందు ఉపయోగ పడుతుందని షుగర్, బిపి ఉన్న వారు కూడా ఈ హోమియో మందులు వేసుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో దారా యుగంధర్, గుళ్ళ ప్రదీప్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పీటిసి పైడి వైఖరిని ఖండించిన బిఆర్ఎస్ నాయకులు



*దమ్మపేట, ఆగస్టు 14 ప్రభాతవార్త:*
అభిమానం పేరుతో రాజకీయం చేస్తున్న మాజీ జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు వైఖరిని మండల బిఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. బుధవారం దమ్మపేటలో జరిగిన సమావేశంలో మండల నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బిపారంతో జెడ్పీటిసిగా గెలిచి ఐదేళ్ళు పదవిని, అధికారాన్ని అనుభవించి పార్టీ అధికారం కోల్పోయిన తరువాత అవకాశవాదంతో అధికార పార్టీకి వత్తాసు పలకడం బాధాకరమన్నారు. అధికార పార్టీ మంత్రిని సమర్ధిస్తూ పైడి చేసిన వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని పార్టీ కష్టకాలంలో అండగా నిలవాల్సిన సమయంలో ఇప్పుడు అధికార పార్టీలోకి వెళ్ళడానికి అభిమానం గుర్తొచ్చిందా అని ప్రశ్నించారు. వాస్తవాలను ఒప్పుకోలేకపోతే పార్టీని వీడి మీ వైఖరిని కొనసాగించుకోవచ్చని పార్టీలో కొనసాగుతూ పార్టీ అగ్ర నాయకులను విమర్శించినా తప్పు పట్టినా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్‌కు దగ్గరవ్వాలంటే బిఆర్ఎస్‌కు రాజీనామ చేసి వేరే మార్గాలను చూసుకోవాలని అంతేకాని సంకుచిత రాజకీయాలతో దిగజారిపోవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు మాజీ అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, బిఆర్ఎస్ మండల కార్యదర్శి దొడ్డా రమేష్, మాజీ ఉప సర్పంచ్ దారా యుగంధర్, రావుల శ్రీనివాసరావు, యార్లగడ్డ శ్రీను, బుడే, పాకనాటి శ్రీనివాసరావు, కునుసోత్ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## బస్‌పాస్ మేళా ప్రారంభించిన ఎమ్మెల్యే జారె

*దమ్మపేట, ఆగస్టు 14 ప్రభాతవార్త:*



దివ్యాంగులకు బస్‌పాస్ మేళాను శాసనసభ్యులు జారె ఆదినారాయణ దమ్మపేటలో డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి ఆద్వర్యంలో చిన్నశెట్టి యుగంధర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జారె ప్రారంభించి మాట్లాడారు. పవన్ జ్ఞాపకార్ధం ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన చిన్నశెట్టి యుగంధర్‌కు జారె కృతజ్ఞతలు తెలిపారు. ఇదే మాదిరి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు రాబోయే రోజుల్లో నిర్వహించాలని అన్నారు. అదే విధంగా సత్తుపల్లి నుండి అశ్వారావుపేట వెళ్లే బస్సులను దమ్మపేట బస్టాండ్‌కు వచ్చి వెళ్ళే విధంగా అనుమతి ఇవ్వాలని ఆర్‌టిసి డిపో మేనేజర్‌ను ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కెవి సత్యనారాయణ, కక్కిరాల రమేష్, అత్తులూరి వెంకటరామారావు, కొయ్యల అచ్యుతరావు, తిరువీధుల జేమ్స్, రొయ్యల కుమార్, పర్వతనేని ప్రసాద్, మాజీ ఎంపిపి సోయం ప్రసాద్, ఆర్‌టిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## విష జ్వరాలు నివారణకై ఉచిత హోమియో మందు పంపిణి



*దమ్మపేట,ఏజెన్సీ,ఆగస్టు ,14,ప్రభాతవార్త ;*
విషజ్వరాలు,చికిన్ గున్యా నివారణకై ఉచిత హోమియో మందు దమ్మపేట ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో వాసవి భవన్‌లో పంపిణి చేశారు.ఈ సందర్బంగా డాక్టర్ నాగేంద్రబాబు మాట్లాడుతూ వాతావరణ మార్పువల్ల విషజ్వరలు,చికిన్ గున్యా వంటి వ్యాదులు ప్రబలుతున్నాయని హోమియో మందు వాడినట్లైతే జ్వరాలు మనదరిచేరవన్నారు.నివారణ కొరకు దమ్మపేట ఆర్యవైశ్య సంఘ అధ్వర్వంలో హోమియో మందు ఉచితంగా పంపిణి చేయటం జరుగిందని ఈ మందు మూడు రోజుల పాటు ఉదయం పది గోలిల చోప్పున వడినట్లైతే విషజ్వరలు ప్రబలకుండా ఉంటయన్నారు.ఇవి జ్వరం ఉన్నవారు కూడ వడవచ్చాని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం వర్కింగ్ అధ్యక్షుడు దారా యుగంధర్,మండల అధక్షులు పసుమర్తి రామభద్రరవు,పట్టణ అధ్యక్షులు దారా ప్రసాద్,అత్తులూరి వెంకట రామారావు,కొనకళ్ల చక్రధర్,మురళి,వినోద్,శివ,సందప్,పమిడి వెంకటేశ్వరావు తదితరులు పాల్గోన్నారు.

## మంత్రి తుమ్మలను అవమానిస్తే సహించం



*దమ్మపేట,ఏజెన్సీ,ఆగస్టు ,14,ప్రభాతవార్త ;*
మాజీ మంత్రి హరీష్‌రావు ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని వ్యవసాయ శాఖ మంత్రి తమ్మలను అవమానిస్తే సహించేది లేదని దమ్మపేట మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు.బుదవారం మండల కాంగ్రెస్ నాయకులు సమావేశం దమ్మపేటలో ఏర్పాటు చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి ప్రధాత తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,చేనేత శాఖ మంత్రి తమ్మల నాగేశ్వరావు క్రెడిట్ కోసం పని చేసే వ్యక్తి కాదన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ది చేసిన గొప్పనాయకుడని అటువంటి వ్యక్తి తుమ్మలను మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించటం సరైన పద్దతి కాదన్నారు.మంత్రి తుమ్మల 45 ఏళ్ల రాజకియ జీవితంలో ఏనాడు వ్యక్తిగత స్వలాభం కోసం పనిచేయలేదని,ప్రతినిత్యం జిల్లా అభివృద్దే లక్ష్యంగా పనిచేశారని అలాంటి వ్యక్తిపై మాజీ మంత్రి హరీష్‌రావు అసత్య అరోపణలు మంచిది కాదని హితవు పలికారు.మంత్రి తుమ్మలను అవమానిస్తే సహించమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్,కాసాని నాగప్రసాద్,కె.వి.సత్యనారాయణ,మాజీ ఎంపిపి సోయం ప్రసాద్,కొయ్యల అచ్యుతరావు,సోసైటి చైర్మన్ ఏల్లిన రాఘవరావు,ఉపేంద్ర బాబు,ఎర్ర వసంతరావు,కక్కిరాల రమేష్,యారగొర్ల రాధాకృష్ణ,మన్నెం అప్పారావు,దొడ్డ ప్రసాద్,ఇస్లవత్ శ్రీను,బొల్లికొండ నాగేశ్వరావు తదితరులు పాల్గోన్నారు.

# జీరో దందా అక్రమ కలప వ్యాపారం

**నియంత్రణలో ఫారెస్ట్ శాఖ వైఫల్యం**

**టేకులపల్లి, వయా, ఖమ్మం రవాణా**

**అక్రమంగా తరలిస్తున్న కలప స్వాధీనం**

**కలపతో పాటు వాహనం సీజ్**

*కారేపలి, ఆగస్టు 14, ప్రభాతవార్త :*

కలప అక్రమ రవాణాపై అటవీశాఖ అధికారుల కనుసన్నల్లోనే జరుగుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు, కలప వ్యాపారులు చేతులు కలపడంతో వారి జీరో వ్యాపారం సంపాదన "3 పువ్వులు... 6కాయలు"గా వర్ధిల్లుతొందనే ప్రచారం జరుగుతోంది. ఉన్నతాధికారులు అనుమానం రాకుండా అప్పుడప్పుడూ తూతు మంత్రంగా దాడులు చేసి, కేసులు నమోదు చేస్తూ పెద్ద ఎత్తున కలపను పట్టణ ప్రాంతాలకు తరలిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. వంట చెరుకు, బొగ్గు బట్టీ ముసుగులో కలప రవాణా సాగుతుంది. ఇంతా జరుగుతున్నా... అక్రమ కలప రవాణాను అరికట్టేందుకు అటవీశాఖాధికారులు తీసుకున్న చర్యలు మీత్రం శూన్యంగా కనిపిస్తున్నాయి. ఈ విషయంలో అధికారులు మేలుకోకుంటే భవిష్యత్తులో ఎన్ని మొక్కలు నాటినా నిష్ ప్రయోజనమేనని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ



నరికివేత, రవాణాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి నుండి ఖమ్మం సామిల్లుకు టేకుకర్రను తరలించి మరల సైజు చేసిన కలపను తిరిగి టేకులపల్లి ద్వారా వేరే ప్రాంతాలకు విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఖమ్మం, ఇల్లందు మార్గంలో ముచ్చర్ల క్రాస్ రోడ్డు వద్ద ఖమ్మం నుండి ఇల్లందుకు టీఎస్ 28 టీ 88వ9 నెంబర్ గల టాటా ఏసీ వాహనంలో ఏలాంటి అనుమతులు లేకుండా టేకు చెక్కలు రవాణా చేస్తుండగా అటవీ అధికారులు తనికీలు బీట్ ఆఫీసర్ నాగరాజు పట్టుకున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న కలపను స్వాదీనం చేసుకుని వాహనంతో పాటు మంగళవారం కారేపల్లిలోని అటవీ శాఖ కార్యాలయానికి తరలించినట్లు సెక్షన్ అధికారి డి శిల్ప తెలిపారు. ఈ చెక్కులు



ఖమ్మంలోని విశ్వకర్మ, ఓం సాయిరాం, దుర్గాప్రాసద్ సామిల్లులో తీసుకొని వస్తున్నట్లు డ్రైవర్ పేర్కొన్నట్లు తెలిపారు. వీటి విలువ సుమారు రూ. 50వేలు ఉంటుందని, కలపతో పాటు వాహనాన్ని సైతం సీజ్ ఏసి అటవి అదికారులు విచారణ చేపట్టారు. అయితే దీనికి సంబందించిన పూర్వపరాలు పరిశీలిస్తే గతంలో ఖమ్మంలో ఒక పేరుతో గల సామిల్లు ప్రభుత్వానికి చెల్లించాల్సిన జీఎస్టీ రూ. లక్షలు ఎగనామం పెట్టినట్లు సమాచారం . సదరు ఆ మిల్లు వేరే పేరుతో మార్పు చేసి యధేశ్చగా మిల్లు నడిపిస్తూ కలప వ్యాపారం కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. ఆ మిల్లుకు టేకులపల్లి ద్వారా కలప అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం. ఈ విషయంలో అటవీ శృాఖాధికారులు పూర్తిస్దాయి విచారణ చేపడితే వాస్తవాలు బయటకు వచ్చే అవకాశాలు అధికంగా ఉన్నాయి.

## విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన ఎంపీవో ప్రభాకర్‌రెడ్డి



*కామేపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త:*

కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎంపీవో ప్రభాకర్‌రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనంను పర్యవేక్షించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి మెనూ అమలును పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, విద్యా బోధనను హెచ్ఎం బి.యశోదను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయితీ కార్యదర్శి పెంద్ర అనిల్‌కుమార్, మధ్యాహ్న భోజనం ఏజన్సీ మహిళలు పాల్గొన్నారు.

## బాలికల చదువు భవితకు పునాది



*కామేపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త:*

సామాజిక సేవలో భాగంగా ముత్తూట్ ఫైనాన్స్ ఆధ్వర్యంలో బాలికల చదువు సమాజానికి ఏలా ఉపయోగపడుతుందనే అంశంపై కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్ధినిలకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. పోటీల్లో పాల్గొని బాలికలు ప్రతిభను చాటిచెప్పారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్దానంలో నిలిచిన విద్యార్దినీలను అభినందించారు. వారికి బహుమతులను ప్రధానం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో అద్భుతంగా చదువుతున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ముస్తాఫానగర్ బ్రాంచ్ మేనేజర్ మోహన్‌రావు, నవీన్, పాఠశాల హెచ్ఎం ఏ.శైల, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ జిల్లా నాయకులు పుచ్చకాయల కు పితృవియోగం



*కామేపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త:*

టీడీపీ జిల్లా నాయకులు పుచ్చకాయల సత్యనారాయణకు పితృవియోగం కలిగింది. కామేపల్లి మండలం తాళ్ళగూడెం గ్రామానికి చెందిన పుచ్చకాయల గురవయ్య (80) బుధవారం మృతి చెందారు. గురవయ్య మృతి చెందిన వార్తను తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కామేపల్లి సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, పింజరమడుగు మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, రఘునాధపాలెం మండలం మాజీ జడ్పీటీసీ మలీదు హైమవతి, ఖమ్మం కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు, వివిధ పార్టీల జిల్లా, మండల నాయకులు కిలారు కృష్ణయ్య, అజ్మీరా హరి, అజ్మీరారాజు, అంతోటి అచ్చయ్య, శెట్టి శ్రీనివాస్, మద్దిన్ని నర్సింహారావు, నల్లమోతు రవి, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, కృష్ణ, వెంకటకృష్ణ, తెల్లబోయిన సురేష్, ఉపేందర్, ప్రభాకర్, పెరుగు రాము, ప్రవీణ్‌లు గురవయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం గురవయ్య అంత్యక్రియలు కుటుంబీకులు, బంధువులు నిర్వహించారు.

## నాణ్యమై భోజనం అందించాలి

*కరకగూడెం, ప్రభాతవార్త:*



మండలంలోని చిరుమళ్ల గిరిజన ఆశ్రమ పాఠశాలను మండల తహశీల్దార్ నాగప్రసాద్ బుధవారం అకస్మికతనిఖీ నిర్వహించారు. ఇప్పటి వరకు పూర్తయిన పాఠ్యాంశాలను నుంచి విద్యార్థులను ప్రశ్నలు అడిగి సమాదానాలు రాబట్టారు. వారికి అందిస్తున్న భోజన వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆహారం పరిశీలించారు. మెను సక్రమంగా పాటించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిచాలని సూచించారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## ఘనంగా ముత్యాలమ్మ బోనాలు





*కారేపల్లి, ఆగస్టు 14, ప్రభాతవార్త :*

సింగరేణి మండలం పేరుపల్లి గ్రామంలో బుధవారం ముత్యాలమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ముత్యాలమ్మ తల్లికి అత్యంత భక్తి శ్రద్దలతో బోనాలు నిర్వహించారు. డప్పు వాయిద్యాలతో అమ్మవారి ఆలయానికి ప్రదర్శనగా వెళ్ళి మొక్కులు సమర్పించారు. గ్రామ దేవతను వేడుకున్నారు. అనంతరం ముత్యాలమ్మతల్లికి పసుపు, కుంకుమలతో చీరలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ బోనాల సంబురాల్లో మాధవి, రేణ/క, రజిత, సుజాత, పీకే రజిత, మమతా, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ బోనాలు



*కారేపల్లి, ఆగస్టు 14, ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన కారేపల్లి గ్రామంలో బుధవారం ముత్యాలమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంరద్భంగా మాజీ ఎంపీటీసీ దంపతులు ఇమ్మడి రమాదేవి, తిరుపతిరావు, ముత్యాలమ్మ తల్లకి పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భారీ సంఖ్యలో మహిళలు ముత్యాలమ్మ తల్లికి అత్యంత భక్తిశ్రద్దలతో బోనాఉల నైవేధ్యంగా అందజేశారు. డప్పు వాయిద్యాలతో అమ్మవారి ఆలయానికి ప్రదర్శనగా వెళ్ళి మొక్కులు సమర్పించారు. గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని గ్రామ దేవతను వేడుకున్నారు.

## మద్దులపల్లిలో రైతులు ఆందోళన



*కామేపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త:*

మద్దులపల్లి గ్రామంలో రైతులు బుధవారం ఆందోళన నిర్వహించారు. రహదారి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూరైతులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.... అనేక సంవత్సరాల నుండి ఇమ్మడి రామనాథం చేను నుండి కబరాస్తాన్ వరకు వెళ్ళే రహదారి చిన్నపాటి వర్షం వస్తే అధ్వాన్నంగా తయారై నడిచేందుకు కూడా వీలు లేకుండా ఉందని అనేకసార్లు ప్రజాప్రతినిధులకు సమస్య విన్నవించినా పరిష్కారం కావడం లేదని ఆవేదనవ్యక్తం చేశారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రత్యేక నిధులతో శాశ్వత రహదారి నిర్మాణం చేపట్టాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో రైతులు గట్టికొప్పుల నారాయణరెడ్డి, ఇమ్మడి రామనాథం, గుగులోత్ గబ్రూ నాయక్, నలబోలు సుధాకర్‌రెడ్డి, నల్లమోతు వెంకటేశ్వర్లు, బావ్‌సింగ్, జమ్లా, రాసాల రమేష్ పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల సేవలు చిరస్మరణీయం
### - ఎస్‌బిఐ తల్లాడ శాఖ మేనేజర్ యం. ఫణికుమార్




*తల్లాడ, ఆగస్టు 14, ప్రభాతవార్త*

దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో స్వాతంత్ర్య సమరయోధుల సేవలు చిరస్మరణీయంగా ఉన్నాయని ఎస్‌బిఐ తల్లాడ శాఖ మేనేజర్ యం. ఫణికుమార్ అన్నారు. బుధవారం స్థానిక వైద్య వేదికలో తల్లాడ, వైరా మండలాలకు సంబంధించి స్వాతంత్ర్య సమరయోధులను ఎల్‌హెచ్‌ఓలు పవన్‌కుమార్, రంగయ్య, ఆర్‌బిఓ ఖమ్మం రవీందర్‌తో కలిసి మేనేజర్ మాట్లాడుతూ నేడు ప్రజలు శాంతియుతంగా ఉంటున్నారంటే ఆనాడు స్వాతంత్ర్య సమరయోధుల పోరాట ఫలితమేనని గుర్తు చేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులను ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. స్వాతంత్ర్య సమరయోధులకు కేంద్ర ప్రభుత్వం గౌరవ వేతనం ఇస్తుందని, ప్రతి ఒక్కరు వారిని గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విష్ణుమోహన్‌రావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో నిమగ్నమైన తహశీల్దార్

*తల్లాడ, ఆగస్టు 14, ప్రభాతవార్త*



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం వైరాలో జరిగే సభలో పాల్గొంటుండగా స్థానిక తహశీల్దార్ వి. రవికుమార్ విధుల్లో నిమగ్నమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయల ఋణమాఫీను వైరాలో ప్రకటించనున్న నేపథ్యంలో పెద్ద సంఖ్యలో బహిరంగ సభ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి. రవికుమార్‌తో పాటు ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## లంకపల్లిలో వైద్య ఆరోగ్య శిబిరం




*పెనుబల్లి, ఆగస్టు 14, ప్రభాతవార్త*

మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లంకాసాగర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని లంకపల్లి గ్రామంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 62 మందికి వైద్య చికిత్సలు అందించారు. 26 మంది నుండి రక్త నమూనాలు సేకరించి లేబోరేటరికి పంపించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరి, జీవ్ సిబ్బందితో నీరు నిల్వ ఉన్న గుంతలలో ఎఎల్ఓ చేసి ఆయిల్ బాల్స్ వదిలారు. లంకపల్లిలో గల ప్రైవేట్ రక్త పరీక్షా కేంద్రంను, ఆర్ఎంపి, పిఎంపి ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను సందర్శించి వారిని అర్హతకు మించి చికిత్స చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ కిరణ్‌తో పాటు పిహెచ్ఎన్ సుగుణదేవి, హెల్త్ సూపర్‌వైజర్ బి. నాగేశ్వరరావు, బషీరుద్దీన్, నిర్మల, ఎంఎల్‌హెచ్‌పి వికితా, హెల్త్ అసిస్టెంట్ రవి, కరీమ్, ఎఎన్ఎంలు నాగేషమ్మ, నాగమణి, పి. రమాదేవి, నాగమణి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 14 :*

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో బుధవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతులమీదుగా మణుగూరు, అశ్వాపురం, గుండాల మండలాలకు చెందిన లబ్ధిదారులకు రూ.8లక్షల 30వేల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలపై విమర్శలు చేయడం సరికాదు



*కల్లూరు, ఆగస్టు 14, ప్రభాతవార్త*

మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపై మాజీ మంత్రి హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలను కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. బుధవారం కల్లూరులో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు అధికారం పోయిందని నిరుత్సాహంతో చిల్లరగా మాట్లాడటం వారి అజ్ఞానానికి నిదర్శనం అన్నారు. అభివృద్ధికి సహకరించాల్సింది పోయి అజ్ఞానంగా, అవివేకంగా మాట్లాడటం సరికాదన్నారు. జలగం వెంగళరావు తరువాత అభివృద్ధి ప్రధాత తుమ్మల నాగేశ్వరరావుకు దక్కుతుందని అన్నారు. ఆనాడు అభివృద్ధి చేయలేని వ్యక్తి ఈనాడు విమర్శించడం తగదని పేర్కొన్నారు. ఇలాంటి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని పేర్కొన్నారు. అవసరమైతే ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాలి తప్ప ఎలాంటి విమర్శనాత్మకమైన మాటలు మాట్లాడి ఆయన అజ్ఞానానికి నిదర్శనమని విమర్శించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ, మాజీ ఎంపిటిసి కృష్ణారెడ్డి, నాయకులు ఏనుగు సత్యంబాబు, మేకల సాంబశివరావు, పెద్దబోయిన శ్రీను, లక్కినేని రమేష్, శివా నాయక్, అనిమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరుకు చేరిన సాగర్ జలాలు



*కల్లూరు, ఆగస్టు 14, ప్రభాతవార్త*

కల్లూరులో బుధవారం నుంచి మధిర బ్రాంచికు 400 క్యూసెక్కుల నీటి ప్రవాహం జరుగుతున్నట్లు కల్లూరు డివిజన్ ఈఈ లక్ష్మీనారాయణ తెలిపారు. బుధవారం నుంచి ఈ జలాలు ఆయకట్టు పరిధిలోని పలు రకాల పంటలను సాగు చేసుకునేందుకు ఈ నీటిని విడుదల చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ ఖరీఫ్ సీజన్‌కు పంటలను సాగు చేసుకునేందుకు ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. కావున ఆయకట్టు ప్రజలు నీటిని పొదుపుగా, వృధా చేయకుండా వాడుకోవాలని కోరారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన సిడిపీవో కనకదుర్గ



*సత్తుపల్లి, ఆగస్టు 14, ప్రభాతవార్త:*

సత్తుపల్లి ప్రాజెక్టు పరిధిలోని సత్తుపల్లి -3 పాలవాడ, మసీదు గుట్ట అంగన్‌వాడీ కేంద్రాలను సీడీపీవో కనకదుర్గ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె అంగన్‌వాడీ సెంటర్‌లోని రికార్డ్స్ ఆధారంగా స్టాక్ చూడటం జరిగింది. అంగన్‌వాడీ టీచర్లు యాప్‌లో చూపించిన హాజరు, అంగన్‌వాడీ సెంటర్‌లో ఉన్నటువంటి పిల్లల హాజరు చూడటం జరిగింది. అంగన్‌వాడి టీచర్స్‌తో ప్రీ స్కూల్ సిలబస్ ప్రకారం ప్రీ స్కూల్ కార్యక్రమాలు చేయించడం జరిగింది. అనంతరం సీడీపీవో కనకదుర్గ మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లు ప్రీ స్కూల్ పిల్లల హాజరు శాతం పెంచాలని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్‌వాడీ పాఠశాలలు ఉండాలని, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు సమయ పాలన పాటించాలని సీడీపీవో కనకదుర్గ సూచించారు. అన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## తల్లాడ మండలాన్ని హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించాలి



*తల్లాడ, ఆగస్టు 14, ప్రభాతవార్త*

తల్లాడ మండలాన్ని వెంటనే హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు మాచర్ల భారతి పేర్కొన్నారు. స్థానిక సిపిఎం ఆఫీస్‌లో శీలం ఫకీరమ్మ అధ్యక్షతన పార్టీ మండల కమిటీ సమావేశంలో మాచర్ల భారతి మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల్లో విష జ్వరాలు, డెంగ్యూ, చికెన్ గున్యా, టైఫాయిడ్ జ్వరాలు ఎక్కువగా ఉన్నాయని, గవర్నమెంట్ హాస్పటల్‌లో తగిన సిబ్బంది లేకపోవడం వలన సరైన మందులు అందుబాటులో లేకపోవడం, రక్త పరీక్షలు నిర్ధారించే ఆధునిక పరికరాలు అందుబాటులో లేకపోవడం వలన పేదలు ప్రైవేట్ వైద్యం చేయించుకోలేక అనేక మంది ఇబ్బందులు గ్రామాల్లో ప్రజాప్రతినిధుల పదవీకాలం ముగియడంతో పాలనా వ్యవస్థ కుంటుపడింది. కాలనీ వాసాల్లో మురుగు నీరు నిలిచే ప్రాంతాల్లో ఈ వ్యాధులు ప్రబలుతున్నాయి. గ్రామ పంచాయితీలలో నిధులు లేని పేరుతో చెత్త సేకరణ ఆగిపోయిందని, గడ్డి జాతా మొక్కలు ఎక్కువగా పెరిగి దోమలు నివారణకు మందులు స్ప్రే చేయకపోవడం మురికి కాలువల్లో పేరుకుపోయిన చెత్త తొలగించడం తదితర కారణాల వలన వ్యాధులు ఎక్కువయ్యాయని వెంటనే జిల్లా అధికారులు స్పందించి మండలంలోని అన్ని గ్రామాల్లో హెల్త్ క్యాంప్‌లు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటి సభ్యులు మాదినేని రమేష్, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, శీలం సత్యనారాయణరెడ్డి, నల్లమోతు మోహన్‌రావు, షేక్ మస్తాన్, సత్తెనపల్లి నరేష్, కళ్యాణపు కృష్ణయ్య, పులి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్ష బరిలో పసుమర్తి విశ్వనాథ్

*పెనుబల్లి, ఆగస్టు 14, ప్రభాతవార్త*



సత్తుపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్ష బరిలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కుటుంబ విధేయుడు పసుమర్తి విశ్వనాథ్ స్థానిక ఎమ్మెల్యే ఆశీస్సులతో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బరిలో ఉన్నారు. పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, సత్తుపల్లి, వేంసూరు మండల యువత 18 నుంచి 35 సంవత్సరాల వయసు ఉన్న అన్నదమ్ములు, అక్కా చెల్లెమ్మలు, కాంగ్రెస్ అభిమానులు, యూత్ కాంగ్రెస్‌లో ఓటు నమోదు చేసుకుని మీ అమూల్యమైన ఓటు వేసి యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు పసుమర్తి విశ్వనాథ్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## మంత్రి, దయానంద్‌పై ఆరోపణలు చేయడం అవివేకం

*తల్లాడ, ఆగస్టు 14, ప్రభాతవార్త*

నిరంతరం రాష్ట్రాభివృద్ధిలో కీలకంగా మారిన వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక శాసనసభ్యురాలు మట్టా రాగమయి భర్త దయానంద్‌పై బీఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేయడాన్ని తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు ఖండించారు. స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో బీఆర్ఎస్ నాయకుల వ్యవహార శైలిపై తీవ్రంగా ఖండిస్తూ భవిష్యత్తులో ప్రజల కోసం పనిచేసే నాయకులపై విమర్శలు చేస్తే ప్రతిఘటన ఉంటుందని హెచ్చరించారు.

# ఆమ్‌ఆద్మీ పార్టీ నేత శ్రీనివాస్ ఒక్కరోజు దీక్ష విజయవంతం

## -నేలకొండపల్లి వద్ద ఎంట్రీ, ఎగ్జిట్ అప్రోచ్‌రోడ్డు ఏర్పాటు చేయాలి

*నేలకొండపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త:*

కోదాడ టూ ఖమ్మం నేషనల్ హైవే రోడ్డు పైకి వాహనదారులు వెళ్ళి వచ్చేందుకు నేలకొండపల్లి గ్రామం వద్ద ఎంట్రీ, ఎగ్జిట్‌కు అనుసంధానంగా అప్రోచ్‌రోడ్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ చేస్తూ ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకుడు, సామాజిక కార్యకర్త పసుమర్తి శ్రీనివాస్ 'మా ఊరికి దారేది' అనే పేరిట బుధవారం నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు చేపట్టిన ఒక్కరోజు దీక్ష విజయవంతమైంది. ఈ దీక్షా శిభిరంను ఆమ్‌ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటి సభ్యుడు, ప్రముఖ కవి, రచయిత, జర్నలిస్ట్ నల్లమోతు తిరుమలరావు సందర్శించి పూలమాల వేసి మద్దతు తెలిపారు. అనంతరం నల్లమోతు తిరుమలరావు మాట్లాడుతూ జాతీయ రహదారుల పేరిట ప్రభుత్వాలు ప్రజల ప్రాణాలను హరిస్తూ కార్పోరేట్ శక్తులు, పెట్టుబడీదారులకు ఏజెంట్‌లుగా సేవ చేస్తున్నాయని ఆయన తీవ్రంగా ఆరోపించారు.



ప్రజల భూములను గుంజుకుని, టోల్ టాక్స్ పేరుతో ఏళ్ళ తరబడి జేబులు కొల్లగొట్టడం కోసం అవకాశం కల్పిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సౌకర్యాలను గురించి పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. చారిత్రాత్మకంగా ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుని, ప్రముఖ పర్యాటక కేంద్రంగా రూపొందుతున్న నేలకొండపల్లి గ్రామంలో దక్షిణ భారతదేశంలోనే అతి పెద్దదైన బౌద్ధస్థూపం, ప్రముఖ వాగ్గేయకారుడు, పరమ భక్తాగ్రేసరుడు, భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవాలయం నిర్మాత భక్తరామదాసు (కంచర్ల గోపన్న) జన్మస్థలమైన నేలకొండపల్లి గ్రామం వద్ద నేషనల్ హైవే రోడ్డు పైకి వాహనదారులు వెళ్ళి వచ్చేందుకు అప్రోచ్‌రోడ్డు లేకపోవడం చాలా బాధాకరమని ఆయన చెప్పారు. వెంటనే నేలకొండపల్లి గ్రామం వద్ద అప్రోచ్‌రోడ్డు వేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ ఒక్కరోజు దీక్షా శిభిరంను నేలకొండపల్లి మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు కొత్త రమేష్, పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, స్థానిక మండల పరిషత్ మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, స్థానిక వ్యాపార, వాణిజ్య ప్రముఖులు మాటూరి సుబ్రమణ్యం, మండల కాంగ్రెస్ నాయకులు పర్సా కృష్ణారావు, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, పట్టణ సిపిఎం కార్యదర్శి మండడపు మురళీకృష్ణ, సిఐటియు జిల్లా నాయకుడు పగిడకత్తుల నాగేశ్వరరావు, ఆచార్లగూడెం గ్రామ ప్రముఖులు మాజీ సర్పంచ్ రేగూరి శ్రాణ్‌కుమార్, అమిరబోయిన బిక్షం, ఆనం బస్విరెడ్డి, పులిమి వీరారెడ్డి, రామయ్య, ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు స్వర్ణ సుబ్బారావు, జిల్లా సహాయ కార్యదర్శి సిద్దెల రాంబాబు, సిపిఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ డివిజన్ నాయకుడు పగిడికత్తుల రామదాసు, టిడిజేఏసి అధ్యక్షుడు పివి చలమయ్య, వివిధ గ్రామాల రాజకీయ పార్టీల నాయకులు, వాణిజ్య, వ్యాపార ప్రముఖులు, ప్రజలు దీక్షా శిభిరంను సందర్శించి తమ సంపూర్ణ మద్దతును, సంఘీభావంను తెలిపారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

# 8వ రోజుకు చేరిన దివ్యాంగుల నిరసన దీక్షలు

*నేలకొండపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త:*

దివ్యాంగుల ఆత్మ గౌరవంను కించపర్చే విధంగా అనుచిత వ్యాఖ్యానాలు చేసిన ఐఏఎస్ అధికారిణి స్మితసబర్వాల్ వెంటనే దివ్యాంగులకు క్షమాపణలు చెప్పాలని తెలంగాణ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటి (టిడిజేఏసి) ఆధ్వర్యంలో దివ్యాంగులు నేలకొండపల్లి లోని పిఎస్ఆర్ సెంటర్ నందు చేపట్టిన నిరసన దీక్షలు బుధవారం నాటికి ఎనిమిదవ రోజుకు చేరాయి. దివ్యాంగుల రిజర్వేషన్‌ల పై అనుచిత వ్యాఖ్యానాలు చేసిన స్మితసబర్వాల్ పై కఠిన చర్యలు చేపట్టాలని, దివ్యాంగుల హక్కుల చట్టంను అన్ని పోలీసు స్టేషన్‌లలో అమలు చేసే



విధంగా జిల్లా పోలీసు ఉన్నతాధికారులు తగిన చర్యలు చేపట్టాలని దివ్యాంగులు నినాధాలు చేస్తూ డిమాండ్ చేసారు. ఈ నిరసనదీక్షా శిభిరంను బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, నేలకొండపల్లి మండల బిజేపి ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్, మండల బిజేపి మైనార్టీమోర్చా అధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్ సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ నిరసన దీక్షా శిభిరంలో దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటి గౌరవాధ్యక్షుడు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, అధ్యక్షుడు పివి చలమయ్య, ఉపాధ్యక్షుడు బాకీ రామకృష్ణ, కార్యదర్శి చిర్రా బిక్షం, సంఘం నాయకులు ఆకం లక్ష్మీ, జై.వెంకటేశ్వర్లు, పొట్టపింజర కోటేశ్వరరావు, ఏసు, సంజయ్, పుల్లయ్య, కొరివి వీరన్న, పిల్లి నాగరాజు, వీరబాబు, వై.నాగరాజు, డి.కోటేశ్వరరావు, సిహెచ్ శ్రీను, పచ్చిపాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సభల కరపత్రాల ఆవిష్కరణ



*నేలకొండపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త:*

ఈ నెల 18వ తేదీన ఖమ్మం నగరంలో జరుగనున్న బహుజన రాజ్య పితామహుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతిసభను జయప్రదం చేయాలని కోరుతూ బౌద్ధమహాసభ జిల్లా అధ్యక్షుడు పెద్దపాక వెంకట్ ఆధ్వర్యంలో గౌడ్ జన హక్కుల పోరాట సమితి, మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు మంద రామారావు సమక్షంలో బుధవారం బైరవునిపల్లి గ్రామంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు పోలంపల్లి పిచ్చయ్య, పోలంపల్లి నాగేశ్వరరావు, మరికంటి రేణుబాబు, గండు సైదులు, పోలంపల్లి నారాయణ, రమేష్, బ్రహ్మం, గోపి, నవీన్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందచేసిన హాస్పిటల్ కార్మికులు



*నేలకొండపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం నందు పని చేస్తున్న స్వీపర్‌లు, పేషెంట్‌కేర్‌లకు, సెక్యూర్టీ గార్డులకు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఐఎఫ్‌టియు అనుభంద తెలంగాణ ప్రగతిశీల ప్రభుత్వ హస్పిటల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు బుధవారం ప్రభుత్వ మెడికల్ ఆఫసీర్ డాక్టర్ మంగళకు వినతిపత్రం అందచేసారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు, సంఘం నాయకులు, హస్పిటల్ కార్మికులు వెంకట్, హీరాలాల్,యశోధ, సైదావలి, వీరాకుమారి, కమలమ్మ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో జ్వరాలు ప్రభలకుండా చర్యలు చేపట్టండి

## -డిఎండ్‌హెచ్‌వో డాక్టర్ మాలతి వెల్లడి

*నేలకొండపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త:*

గ్రామాలలో జ్వరాలు ప్రభలకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ బి.మాలతి వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి, కొత్తకొత్తూరు గ్రామాలలో స్థానిక పిహెచ్‌సి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హెల్త్ క్యాంప్‌లను ఆమె సందర్శించారు. రోగులకు వైద్య సిబ్బంది చేస్తున్న సేవలను ఆమె పరిశీలించి పలు సూచనలు చేసారు. ఎవ్వరైనా జ్వరంలో వస్తే వారికి అన్నిరకాల వైద్య పరీక్షలు చేసి, అవసరమైన మందులు పంపిణీ చేయాలని, రోగులకు డెంగ్యూ లక్షణాలు ఉన్నట్లయితే



వెంటనే సామాజిక ఆరోగ్య కేంద్రంకు పంపాలని ఆమె చెప్పారు. అనంతరం, మండల పరిషత్ కార్యాయం నందు వైద్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామదీపికలతో జరిగిన సమావేశంలో డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ మాలతి మాట్లాడుతూ గ్రామాలలో మురుగు నీటి నిల్వలు లేకుండా చూడాలని, గ్రామాలలో చెత్తా,చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని ఆమె చెప్పారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి దోమలు పెరగకుండా నివారించే చర్యలు చేపట్టాలని ఆమె చెప్పారు. డిఎల్‌పివో టి.రాంబాబు మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్ధ్యం సక్రమంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిడివో యం.యర్రయ్య, ఎంపివో శివ, వైద్యాధికారులు డాక్టర్ ఎన్.నాగమణి, డాక్టర్ ఎండి సన, డాక్టర్ గాత, వైద్య సిబ్బంది హెచ్ఇవో వీరన్న, సూపర్‌వైజర్ ఏడుకొండలు, స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎన్.దేవేందర్‌తో పాటు పలువురు గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామదీపికలు తదితరులు పాల్గొన్నారు.

# రూ.2లు, రూ.5లు, బిళ్ళలు చెల్లవన్న పెట్రోల్ బంక్ పై పోలీసులకు ఫిర్యాదు

*నేలకొండపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త:*

భారతదేశ రిజర్వు బ్యాంక్ ముద్రించి చెలామణిలో ఉంచిన రూ.2లు, రూ.5లు బిళ్ళలు చెల్లవంటూ తిరుమలాపురం గ్రామం వద్ద గల ఎస్సార్ పెట్రోల్‌బంక్ సిబ్బంది చెపడ్డమే కాకఅనుచితంగా దుర్భాషలాడుతూ వ్యాఖ్యానాలు చేయడంతో తీవ్ర మనస్తాపం చెందిన బోదుల బండ గ్రామంకు చెందిన కట్టెకోల హరీష్ అనే యువకుడు బుధవారం నేలకొండపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసాడు. ఈ విషయమై స్థానిక విలేకరులతో బాధితుడు కట్టెకోల హరీష్ మాట్లాడుతూ బోదులబండ గ్రామంకు చెందిన తన పేరు కట్టెకోల హరీష్ అని, తాను తిరుమా లపురం గ్రామం సమీపం లోని చెరువుమాధారం క్రాస్‌రోడ్ వద్ద గల ఎస్సార్ పెట్రోల్‌బంక్ నందు తన బైక్‌లో పెట్రోల్ పోయించుకునేందుకు వెళ్ళానని చెప్పాడు. తన బైక్‌లో రూ.163లు పెట్రోల్ పోయమని



హరీష్ అడగటంతో రూపాయిల బిళ్ళలు చెల్లవని, డబ్బులు ఫోన్‌పే చేయమని పెట్రోల్‌బంక్ సిబ్బంది చెప్పారన్నారు. బ్యాంక్‌లో కూడా చిల్లర పైసలు తీసుకోవడం లేదంటూ సిబ్బంది దబాయించి చెప్పారన్నారు. అంతటితో ఆగకుండా పెట్రోల్‌బంక్ సిబ్బంది అసభ్య పదజాలాలతో దూషించారని హరీష్ ఆవేదన చెందాడు. దీంతో సదరు పెట్రోల్ బంక్ యజమాని, సిబ్బంది పైన కట్టెకోల హరీష్ నేలకొండపల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. ఎస్సార్ పెట్రోల్‌బంక్ వారి పైన గతంలో కూడా పలు ఆరోపణలు, ఫిర్యాదులు ఉన్నా అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని వివిధ గ్రామాల ప్రజలు, స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సదరు పెట్రోల్‌బంక్ వారి పై అధికారులు ఏపాటి చర్యలు చేపడతారో, లేదో చూడాలి.

# సీతారామప్రాజెక్టు పంప్‌హౌజ్-1 ప్రారంభానికి సర్వం సిద్ధం





**-ప్రారంభించనున్న ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క**

**-అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిన పాయం కలెక్టర్ ఐటీడీఎ పీఓ**

**అశ్వాపురం,ఆగస్టు14,ప్రభాతవార్త.**

మండలపరిధిలోని బిజి కొత్తూరు సమీపంలోని సీతారామప్రాజెక్టు పంప్‌హౌజ్-1ను నేడు(గురువారం)ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రారంభించనున్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్వంచ మండలంలోని పూసుగూడెం సమీపంలో నిర్మించిన పంప్‌హౌజ్-2ను ప్రారంభించనున్న నేపథ్యంలో గోదావరి జలాలను అక్కడికి తరలించేందుకు పంప్‌హౌజ్-1వద్ద బుధవారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ భద్రాచలం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ పంప్‌హౌజ్‌ను సందర్శించి ఇరిగేషన్ అధికారులతో సంప్రదింపులు జరిపి ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు.వాస్తవానికి జూన్27న ట్రయల్ రన్ పూర్తిచేశారు.జులై13న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రెవెన్యూ గృహనిర్మాణ పౌరసమాచార శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పంప్‌హౌజ్-1 సందర్శించారు.ప్రస్తుతం లక్షల క్యూసెక్కుల గోదావరి జలాలు వృధాగా సముద్రంలో కలుస్తున్నందున వాటిని సద్వినియోగం చేసుకునేందుకు జిల్లా మంత్రులు ముఖ్యమంత్రిని ఒప్పించి లింక్‌కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్‌లో కలిపేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.అందులో భాగంగానే బుధవారం ఇరిగేషన్ అధికారులు పంప్‌హౌజ్-2మరియు పంప్‌హౌజ్-3ట్రయల్ రన్‌లు విజయవంతంగా పూర్తి చేశారు.పంప్‌హౌజ్-1వద్ద చేసిన ఏర్పాట్లపట్ల ప్రజాప్రతినిధులు అధికారులు సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య పార్టీ సీనియర్ నాయకుడు గాదె కేశవరెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఓరుగంటి రమేష్ ఇరిగేషన్ వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.



# చిల్లర రాజకీయాలు మానుకోండి

**రైతులను అన్ని విధాలుగా మోసం చేసిన బిఆర్ఎస్**

**రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి**

**వైరా, ఆగస్టు14,ప్రభాతవార్త:**



కెసిఆర్ పాలన వలన రాష్ట్ర మొత్తం చిన్నాభిన్నమైందని రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రంగా ధ్వజమెత్తారు. గత పదేళ్ల పాటు సాగిన అస్తవ్యస్త పాలన వలన రైతులను అన్ని విధాలుగా మోసం చేశారని అన్నారు. ఖమ్మం జిల్లా వైరాలో సిఎం రేవంత్‌రెడ్డి పాల్గొని సభ వేదిక ఏర్పాట్లను తుమ్మల నాగేశ్వరరావు బుధవారం సాయంత్రం పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు ఏ మాత్రం సిగ్గుఎగ్గు లేకుండా అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా మోసం చేసి ఇప్పుడు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఆక్షేపించారు. కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు పూర్తి కాకముందే 42లక్షల మంది రైతులకు రూ.31వేల కోట్లతో రూ.2లక్షలు రుణమాఫి గురువారంతో అమలు చేస్తున్నామని తెలిపారు. కాంగ్రేస్ ప్రభుత్వ అధికారులకు వచ్చి 9 నెలలు కూడా కాకముందే బిఆర్ఎస్ పార్టీ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి చిల్లర రాజకీయాలను పట్టిచుకోమని తుమ్మల స్పష్టం చేశారు. ఐదేళ్ల ముందు రైతులు రుణాలను మాఫీ చేయలేని నాయకులు ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని యద్దేవ చేశారు. రైతులను రెచ్చగొట్టే విధంగా కాంగ్రేస్‌ను విమర్శిస్తే సహించేది లేదని తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రాందాస్‌నాయక్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్, సిపి సునీల్‌దత్, కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, రాష్ట్ర పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, పొదిలి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.



# మీ సేవా కేంద్రాల్లో రేట్ల పట్టిక అమర్చాలి

**-అధిక ధరలు వసూలు చేస్తే చర్యలు తప్పవు**

**-దుమ్ముగూడెం తహసిల్దార్ హెచ్చరిక**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::**

దుమ్ముగూడెం మండలంలోని మీ సేవా కేంద్రాల వద్ద కేంద్రాలు అందించే సేవలకు రేట్ల పట్టికను ప్రజలకు కనపడేలా అమర్చాలని దుమ్ముగూడెం తహసిల్దార్ అశోక్‌కుమార్ మీ సేవా కేంద్ర నిర్వహకులకు తెలిపారు. నూతనంగా దుమ్ముగూడెం తహసిల్దార్‌గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఆయన బుధవారం దుమ్ముగూడెం మండలంలోని మీ సేవా కేంద్రాలను తనిఖీ చేశారు. లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న బాలాజీ మీ సేవా కేంద్రం, అనిల్‌కుమార్ మీ సేవా కేంద్రం, ములకపాడులో ఉన్న డేవిడ్ మీసేవా, కాటాయిగూడెం గ్రామం వద్ద ఉన్న శ్రీవెంకటేశ్వర మీసేవా కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రం నిర్వహకులతో మాట్లాడుతూ .. మీ సేవా కేంద్రాలకు వచ్చే ప్రజలకు పరిశుభ్రంగా ఉండే త్రాగునీరు అందించాలని ప్రజల వద్ద నుంచి అధిక ధరలు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని, వారిని హెచ్చరించారు. ఈ సందర్భంగా మీ సేవా కేంద్రాల వద్ద ఉన్న రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలువురు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాలవి అసత్య ప్రచారాలు

**- గత ప్రభుత్వ హయాంలోనే ప్రాజెక్టు డిజైన్**

**- రాజకీయలబ్ధి కోసం రోడ్లెక్కుతున్నారు**

**- సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి**

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 14 :**




ప్రతిపక్షాలు అసత్యప్రచారాలు చేస్తున్నాయని, రాజకీయలబ్ధి కోసం రోడ్లెక్కుతున్నారని గత ప్రభుత్వం హయాంలోనే సీతారామా ప్రాజెక్టు డిజైన్ చేయబడిందని, ఇప్పుడు పంప్‌హౌస్ ప్రారంభించే దశలో కాంగ్రెస్‌ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీతారామాప్రాజెక్టు గత ప్రభుత్వం నిర్మించలేదని మేము అనలేదని, పనులు పూర్తైతే అధికారంలో ఎవరు ఉంటే వారే ప్రారంభిస్తారని ఇదికూడా తెలియని పరిస్థితుల్లో కొందరు ఉన్నారని ఆయన అన్నారు. ప్రజలు బుద్ధిచెప్పినప్పటికీ ఉనికిని కాపాడుకోవడం కోసం రోడ్లెక్కి రాజకీయం చేస్తున్నారని వారిని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు, రైతులు లేరని అన్నారు. ఇక్కడి నుంచి పూసుగూడెం వరకు ప్రాజెక్టు నీళ్ల వెళుతున్నాయని, ఇప్పటికే ట్రయల్‌రన్ కూడా జరిగిందన్నారు. ఇక్కడి నుంచి నీళ్లు వెళ్లే విషయం ప్రతిపక్షాల కళ్లకు కనిపించడంలేదా అన్నారు. రాజకీయప్రచారం కోసం ప్రజలను మభ్య పెట్టేందుకు రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. ఈ నెల 15న సీతారామాప్రాజెక్టు పంప్‌హౌస్ ప్రారంభోత్సవానికి సీఎం రేవంత్‌రెడ్డి వస్తున్నారని, సీఎం పర్యటనను విజయవంతం చేయాలని ఆయన అన్నారు. పినపాక నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున ప్రజలు తరలిరావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పినపాక నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ నాయకులు కాటిబోయిన నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్ పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధులకు ఘన సన్మానం

**రీజినల్ మేనేజర్ లింగస్వామి**

**ఖమ్మం కల్చరల్, ఆగస్టు 14, ప్రభాతవార్త:**



స్వాతంత్ర్య దినోత్సవాన్నిపురస్కరించుకొని బుధవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎస్‌బిఐ బ్యాంక్‌లో స్వాతంత్ర్య సమరయోధులను ఎస్‌బిఐ రీజినల్ మేనేజర్ లింగస్వామి, ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ ప్రశాంత్, పెన్షనర్స్ విభాగ చీఫ్ మేనేజర్ బి.పవన్, ఖమ్మం ఎస్‌బిఐ ప్రాంతీయ కార్యాలయ మేనేజర్ కె.రవిందర్ పెన్షన్ విభాగ డిప్యూటీ మేనేజర్ రంగయ్య, ఎస్‌బిఐ బ్యాంకు మెయిన్ బ్రాంచ్ మేనేజర్ షేక్ ఇబ్రహీం, డిప్యూటీ మేనేజర్ ప్రభాకర్ పలు బ్రాంచుల మేనేజర్లు హాజరై ఘనంగా సన్మానించారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సమరయోధుల ఫించన్ పొందుతున్న 22మందిని ఘనంగా సన్మానించారు. ఎందరో మహానుభావుల పోరాటం,ప్రాణ త్యాగాల కారణంగా నేడు మనమందరం సంతోషంగా ఉన్నామని వారన్నారు. ఆనాడు దేశం కోసం తమ ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడిన అనేక మందిని గుర్తు చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా అన్ని ఎస్‌బిఐ బ్యాంకుల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి బ్రాంచ్ మేనేజర్ రాకేష్ రోషన్, బ్యాంక్ సిబ్బంది పలువురు ఖాతాదారులు పాల్గొన్నారు.